RNI NO .TGTEL/25/A4366

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :80 మంగళవారం 24 ఫిబ్రవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు పెంచాలి



3 లో


విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387


## తిరుమల లడ్డూ వివాదం..

### ఏకసభ్య కమిటీ విచారణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్



2 లో

## ఆంధ్రా గడ్డపై కాలుపెడితే తొక్కిపడేస్తాం..



2 లో

## ఢిల్లీలో రెండు ప్రముఖ

### పాఠశాలలకు బెదిరింపు మెయిల్స్




2 లో

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో హైఅలర్ట్..



2 లో

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో భారీ స్కామ్.. ఒక్కసారిగా షేర్లు ఢమాల్




2 లో

## ఇంటర్నెట్ స్టార్ బేబీ మంకీ "పంచ్" కోసం.. రూ. 2 కోట్ల ఆఫర్



2 లో

## రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు

### ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ అరెస్ట్




2 లో

# మూడో ప్రపంచ యుద్ధం మొదలైంది : జెలెన్‌స్కీ

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆదివారం బీబీసీ కి ఇచ్చిన ఇంటర్వ్యూ సంచలనంగా మారింది. ఈ విస్తృత ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మూడో ఏడాదిలోకి ప్రవేశించిన వేళ ఆయన మాట్లాడుతూ.. "ఈ యుద్ధం కేవలం ఉక్రెయిన్ సరిహద్దుల గురించి మాత్రమే కాదు, గ్లోబల్ సెక్యూరిటీ గురించి. ఇప్పటికే పుతిన్ మూడో ప్రపంచ యుద్ధం మొదలు పెట్టాడు" అని అన్నారు. రష్యా చర్యలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఆయిల్ మార్కెట్లు, ఆహార సరఫరాను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా చైనా, ఇరాన్, నార్త్ కొరియా వంటి దేశాలు రష్యాకు సైనిక, ఆర్థిక మద్దతు అందిస్తున్నాయని ఆరోపించారు. వీరి సహకారం వల్ల యుద్ధం ప్రాంతీయ సమస్యగా కాకుండా అంతర్జాతీయ భద్రతా సంక్షోభంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.

కాల్పుల విరమణకు 'నో'

అలాగే కాల్పుల విరమణ అంశంపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. రష్యా డిమాండ్ చేస్తున్న క్రిమియా, డాన్బాస్ ప్రాంతాలపై నియంత్రణను అంగీకరించే ప్రశ్నే లేదని చెప్పారు. తాత్కాలిక కాల్పుల విరమణ రష్యాకు బలాన్ని చేకూర్చుకునే సమయం ఇస్తుంది, తద్వారా భవిష్యత్తులో మరిన్ని తీవ్రమైన దాడులకు దిగే అవకాశం ఉంది. "పుతిన్ లక్ష్యం కేవలం ఉక్రెయిన్ మాత్రమే కాదు. అతను తన పవర్ ను ప్రపంచంపై విస్తరించాలనుకుంటున్నాడు" అని ఆయన హెచ్చరించారు. ఇదే సమయంలో జెలెన్‌స్కీ.. తమకు అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలకు మద్దతు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అధునాతన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, దీర్ఘశ్రేణి మిస్సైల్స్, ఆర్థిక సహాయం వంటివి అత్యవసరమని తెలిపారు.



2 లో

## తెలంగాణ విద్యార్థులకు బిగ్ అలర్ట్..

### ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు

- దాదాపు 10 లక్షల మంది హాజరు
- రాష్ట్రవ్యాప్తంగా 1,495 కేంద్రాలు
- 28,500 ఇన్విజిలేటర్లు, ప్రత్యేక స్క్వాడ్లు
- హాల్ టికెట్ డౌన్‌లోడ్‌కు అనుమతి
- 7,500 సీసీ కెమెరాలతో నిఘా
- ఒత్తిడికి 14416 టెలి-మానస్ సేవలు




2 లో



# అమెరికా-ఇరాన్ మధ్య కమ్ముకున్న యుద్ధ మేఘాలు

## భారత ఎంబసీ హెచ్చరికలు

- టెహ్రాన్‌లో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్నాయి
- భారత పౌరులను వెంటనే ఇరాన్ వదిలి వెళ్లమని సూచన
- ప్రదర్శనలు, ఆందోళన ప్రాంతాలకు దూరంగా ఉండాలి
- న్యూక్లియర్ డీల్ చర్చలు విఫలం, ఉద్రిక్తత పెరుగుతోంది
- అమెరికా "జీరో ఎన్‌రిచ్‌మెంట్" డిమాండ్, ఇరాన్ తిరస్కారం
- మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక సమీకరణ, క్యారియర్ మోహరింపు
- ఇరాన్ భూగర్భ బంకర్లు, మిస్సైల్ కేంద్రాలను బలోపేతం
- సుప్రీం లీడర్ అలీ ఖమేనీ యుద్ధానికి సిద్ధం అని ప్రకటన

మిగతాది 2 లో

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఇరాన్‌లో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక ఉద్రిక్తతలు, "ఏ క్షణంలోనైనా దాడి జరగవచ్చు" అన్న వదంతులు, అలాగే టెహ్రాన్‌లో రెండో రోజు కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనలు కలిసి పరిస్థితిని గందరగోళంగా మార్చాయి. ఈ నేపథ్యంలో భారత ఎంబసీ సోమవారం అత్యవసర అడ్వైజరీ జారీ చేసింది. గతంలో ఇచ్చిన సూచనల కొనసాగింపుగా ఈ తాజా హెచ్చరిక విడుదలైంది. ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు, ముఖ్యంగా విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారులు, టూరిస్టులు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించి (వాణిజ్య విమానాలు సహా) వీలైనంత త్వరగా ఇరాన్ ను వదిలి వెళ్లాలని సూచించింది. ప్రదర్శనలు, ఆందోళనలు జరుగుతున్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది.

## కిష్త్వార్‌లో ఆపరేషన్ త్రాషి-I విజయవంతం

- మేజర్ జనరల్ ఏపీఎస్ బాల్ ప్రెస్ మీట్
- ముగ్గురు ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్
- సమగ్ర ప్రణాళికతో సాధించిన విజయం
- భద్రతా దళాల సమన్వయ కృషి
- ప్రాణనష్టం లేకుండా ఆపరేషన్ పూర్తి
- శునకం 'టైసన్' వీరమరణం



2 లో

## పాము కాటు ప్రచారం అవాస్తవం

- క్యూలైన్‌లో ఘటనపై టీటీడీ క్లారిటీ
- వరంగల్ దంపతులకు భయం
- అశ్వినీ ఆసుపత్రిలో పరీక్షలు
- స్విమ్స్‌లోనూ నెగటివ్ రిపోర్ట్
- పాము విషపూరితం కాదని నిర్ధారణ
- నిషేధిత ప్రాంతాలకు వెళ్లొద్దని సూచన



2 లో

# డ్రగ్ డాన్ ఎల్ మెన్చో హత్య

## మంటల్లో తగలబడుతోన్న మెక్సికో

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన డ్రగ్స్ మాఫియా డాన్ నెమెసియో రుబ్న్ ఒసెగుయెరా అలియాస్ ఎల్ మెన్చో (60) భద్రతా దళాల కాల్పుల్లో హతమయ్యాడు. ఆదివారం ఎల్ మెన్చో చనిపోయినట్లుగా మెక్సికో రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

అసలు కథ ఇప్పుడే మొదలైంది. ఎల్ మెన్చో అలా హతమయ్యాడో లేదో మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి రణరంగం సృష్టించారు. రహదారులపై వాహనాలను తగలబెట్టారు. ఆస్తులు ధ్వంసంతో పాటు నిప్పుపెట్టారు. పెట్రోల్ బంకులకు నిప్పుపెట్టారు. దీంతో ప్రస్తుతం మెక్సికోలోని నగరాలు పొగలు, మంటలతో ఎగిసిపడుతున్నాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

20 రాష్ట్రాల్లో 250కు పైగా వాహనాలు తగలబెట్టినట్లుగా మెక్సికన్ భద్రతా అధికారులు వెల్లడించారు. రోడ్లుబ్లాక్ చేసి.. రవాణా కారిడార్‌లను స్తంభింజేసి.. ఇళ్లల్లోంచి ప్రజలను బయటకు రాకుండా బీభత్సం సృష్టించారు. ప్రస్తుతం ఒక విమానాశ్రయం దగ్గర కూడా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఎల్ మెన్చోకు మద్దతుదారులైన వారంతా ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అధికారులు వెల్లడించారు. హత్యకు ప్రతీకార చర్యగా దారుణాలకు ఒడిగట్టినట్లుగా చెప్పారు. ఇక ఎయిర్ కెనడా, యునైటెడ్, ఏరోమెక్సికో, అమెరికన్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన విమానయాన సంస్థలు విమాన సర్వీసులను నిలిపివేశాయి.



2 లో

# డ్రైవర్ల రాత మార్చనున్న 'భారత్ టాక్సీ'..

## కేంద్ర మంత్రి అమిత్ షా కీలక ప్రకటన

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో 'భారత్ టాక్సీ' ప్రాజెక్టు విశేషాలను వివరిస్తూ కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. కష్టపడి పనిచేసే సామాన్యుడికే లాభాలు దక్కాలనే ఉద్దేశంతో 'భారత్ టాక్సీ'నీ తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ప్రైవేట్ ట్యాక్సీ కంపెనీలు డ్రైవర్ల సంపాదనలో 30 శాతం వరకు కోత విధిస్తున్నాయని, కానీ భారత్ టాక్సీలో డ్రైవర్లే యజమానులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ భారత్ టాక్సీ ప్రాజెక్టులో డ్రైవర్లు కేవలం రూ. 500 పెట్టుబడితో చేరవచ్చని అమిత్ షా వివరించారు. దీని లాభాల పంపిణీ గురించి వివరిస్తూ.. మొదటి మూడు ఏళ్ల పాటు డ్రైవర్లకు నిర్ణీత అద్దె లభిస్తుందని, అయితే ఆ తర్వాత వారు లాభాల్లో వాటా పొందుతారని తెలిపారు. ఉదాహరణకు సంస్థ రూ. 25 కోట్లు సంపాదిస్తే, అందులో 20 శాతం నిధులు ట్యాక్సీ మూలధనంగా జమ అవుతాయని, మిగిలిన 80 శాతం లాభాలను డ్రైవర్లు నడిపిన కిలోమీటర్ల ఆధారంగా నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు.




2 లో

# ఇంటర్నెట్ స్టార్ బేబీ మంకీ "పంచ్" కోసం.. రూ. 2 కోట్ల ఆఫర్



న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): జపాన్‌లోని ఇచికావా సిటీ జూ లో ఉన్న ఏడు నెలల బేబీ జపనీస్ మాకాక్ కోతి "పంచ్" ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయింది. తల్లి తిరస్కరించడంతో జూ సిబ్బంది దాన్ని పెంచారు. ఇతర కోతులు దాన్ని దగ్గరికి రానీయకపోవడంతో, పంచ్ ఒక స్టఫ్ట్ ఆరెంగుటాన్ బొమ్మను గట్టిగా పట్టుకుని ఓదార్పు పొందుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి. తర్వాత వచ్చిన కొన్ని వీడియోల్లో పెద్ద కోతులు పంచ్‌ను లాగడం, కొట్టడం వంటి సీన్లు కనిపించడంతో "బుల్లింగ్" అని భావించి నెటిజన్లు భారీగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వీడియోలు చూసిన ఇన్‌ఫ్లుయెన్సర్ ఆండ్రూ టేట్, సోదరుడు ట్రిస్టన్ టేట్ ట్విట్టర్లో పోస్ట్ చేశాడు. "ఈ కోతి ఏ జూలో ఉంది? నేను, ఆండ్రూ టేట్ కలిసి దాన్ని కొనేస్తాం. సుమారు రూ. 2 కోట్లు. నేను జోక్ చేయడం లేదు" అని పోస్టు చేశారు. ఈ పోస్ట్ కొద్ది రోజుల్లోనే 55 లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి.

ట్రిస్టన్ టేట్ బిడ్ వల్ల సోషల్ మీడియాలో భారీ డిబేట్ మొదలైంది.. కొందరు టేట్ బ్రదర్స్ దాన్ని రెస్క్యూ చేయాలని సపోర్ట్ చేశారు. మరికొందరు జూలోనే ఉంచి సరైన కేర్ ఇవ్వాలని, డబ్బుతో కొనడం సరికాదని అంటున్నారు. కొందరు జూకు డొనేషన్లు చేయాలని సూచిస్తున్నారు. ఇటీవలే ట్రాన్ జస్టిన్ సన్ కూడా ఈ జూకు 100,000 డాలర్లు డొనేట్ చేశాడని వార్తలు వచ్చాయి. జూ ఇంకా టేట్ బ్రదర్స్ ఆఫర్‌పై ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. పంచ్ ఇప్పుడు క్రమంగా ఇతర కోతులతో స్నేహం చేస్తోందని, హ్యాపీగా ఉందని రిపోర్టులు చెబుతున్నాయి. ఈ క్యూట్ బేబీ మంకీ స్టోరీ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది హార్ట్స్‌ను టచ్ చేసింది.

# డ్రైవర్ల రాత మార్చనున్న 'భారత్ టాక్సీ'.. కేంద్ర మంత్రి అమిత్ షా కీలక ప్రకటన

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో 'భారత్ టాక్సీ' ప్రాజెక్టు విశేషాలను వివరిస్తూ కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. కష్టపడి పనిచేసే సామాన్యుడికే లాభాలు దక్కాలనే ఉద్దేశంతో 'భారత్ టాక్సీ'నీ తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ప్రైవేట్ ట్యాక్సీ కంపెనీలు డ్రైవర్ల సంపాదనలో 30 శాతం వరకు కోత విధిస్తున్నాయని, కానీ భారత్ టాక్సీలో డ్రైవర్లే యజమానులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

ఈ భారత్ టాక్సీ ప్రాజెక్టులో డ్రైవర్లు కేవలం రూ. 500 పెట్టుబడితో చేరవచ్చని అమిత్ షా వివరించారు. దీని లాభాల పంపిణీ గురించి వివరిస్తూ.. మొదటి మూడు ఏళ్ల పాటు డ్రైవర్లకు నిర్ణీత అద్దె లభిస్తుందని, అయితే ఆ తర్వాత వారు లాభాల్లో వాటా పొందుతారని తెలిపారు. ఉదాహరణకు సంస్థ రూ. 25 కోట్లు సంపాదిస్తే, అందులో 20 శాతం నిధులు ట్యాక్సీ మూలధనంగా జమ అవుతాయని, మిగిలిన 80 శాతం లాభాలను డ్రైవర్లు నడిపిన కిలోమీటర్ల ఆధారంగా నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు.

"సాధారణ కంపెనీల లక్ష్యం ధనవంతులను మరింత ధనవంతులుగా చేయడం, కానీ మా లక్ష్యం కష్టపడే డ్రైవర్లను యజమానులను చేయడం" అని అమిత్ షా పేర్కొన్నారు. డ్రైవర్లు కేవలం పని వారే కాకుండా లాభాల్లో వాటాదారులుగా మారతారని, అయితే ఈ ఫలితాలు అందడానికి మొదటి మూడు ఏళ్ల పాటు కొంత ఓపిక పట్టాలని ఆయన సూచించారు. ఈ విధానం వల్ల ట్యాక్సీ రంగంలో డ్రైవర్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని ఈ సందర్భంగా అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ విద్యార్థులకు బిగ్ అలర్ట్.. ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో మొత్తం 9,97,075 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. అందులో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4,89,126 మంది, సెకండియర్ విద్యార్థులు 5,07,949 మంది ఉన్నారు. ఇందుకోసం స్టేట్ వైడ్‌గా 1,495 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రైవేటు కాలేజీలతో పాటు 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలు కూడా ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 28,500 మంది ఇన్విజిలేటర్లు, 75 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 200 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందే, అంటే ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి లేదా కళాశాలల నుండి హాల్ టికెట్లు పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సంతకం లేకపోయినా డౌన్‌లోడ్ చేసిన హాల్ టికెట్లను అనుమతించాలని బోర్డు ఆదేశించింది.

7,500 సీసీ కెమెరాలతో నిఘా..

ఇక సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పరీక్షా హాల్లోకి అనుమతించరు. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు. విద్యార్థుల కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, ఫర్నిచర్, గోడ గడియారాలు వైద్య సహాయం అందుబాటులో ఉంటాయి. పరీక్షా కేంద్రాల వద్ద నిఘా కోసం సుమారు 7,500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని టీజీబీఐఈ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నేరుగా పర్యవేక్షిస్తారు. అలాగే, పరీక్షల సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.

మానసిక ఒత్తిడి నివారణకు 'టెలి-మానస్'

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురైతే నిపుణులైన సైకాలజిస్టుల సలహాల కోసం 14416 అనే టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని బోర్డు సూచించింది. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉండనున్నాయి.

# పాము కాటు ప్రచారం అవాస్తవం

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తిరుమలలో దర్శన క్యూలైన్ లో మహిళా భక్తురాలికి పాము కాటు అని ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తమని టీటీడీ వెల్లడించింది. తెలంగాణలోని వరంగల్ జిల్లాకు చెందిన శరత్ బాబు, మౌనిక దంపతులు ఆదివారం రాత్రి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారని వివరించారు.

ఈ నేపథ్యంలో ట్యాక్సీలో మ్యూజియం సమీపాన ఉన్న ఆర్.బి.సెంటర్ పార్కింగ్ ఏరియాకు చేరుకోగానే మౌనిక తన పాదాలకు పసుపు రాసుకునేందుకు చీకటిలో పక్కనే ఉన్న స్థలంలోకి వెళ్లిందన్నారు. ఈ క్రమంలో కాలుపై స్పర్శ తగలడంతో భయపడి భర్త శరత్ వివరించగా ఆ ప్రాంతాన్ని పరిశీలించగా చిన్న పాము కనిపించిందన్నారు.

వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం అందించడంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రికి తరలించారని, వైద్యులు పరీక్షలు నిర్వహించి ఎలాంటి పాము కాటు లేదని నిర్ధారించారని వివరించారు. అయినప్పటికీ మహిళా భక్తురాలి ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ఎలాంటి సమస్య లేదని నిర్ధారించారని వెల్లడించారు. ఆ పాము కూడా విషపూరితం కాదని విచారణలో తేలిందన్నారు. సోమవారం ఉదయం దంపతులు క్షేమంగా శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తులు తమ భద్రత దృష్ట్యా టీటీడీ నిర్దేశించిన ప్రాంతాల నుంచి మాత్రమే క్యూలైన్లలోకి వెళ్లాలని, తిరుమల పరిసరాల్లోని నిషేధిత అటవీ ప్రాంతాల్లో సంచరించవద్దని టీటీడీ భక్తులకు విజ్ఞప్తి చేసింది .

# ఆంధ్రా గడ్డపై కాలుపెడితే తొక్కిపడేస్తాం.. బిఆర్ఎస్ కు మంత్రి వాసంశెట్టి స్ట్రెయిట్ వార్నింగ్

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కోనసీమ వేదికగా ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన కేవలం విమర్శలతో ఆగకుండా, సరిహద్దు దాటి వస్తానంటే ఊరుకునేది లేదని తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీకి స్ట్రెయిట్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణకే పరిమితమైన గులాబీ పార్టీ, ఆంధ్రా గడ్డపై కాలు మోపాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యంగా శెట్టిబలిజ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సెన్సేషన్ అవుతున్నాయి. తెలంగాణలో శెట్టిబలిజలను ఓసీల్లో చేర్చి అన్యాయం చేసిన చరిత్ర కేసీఆర్ ది అని మండిపడ్డారు. అలాంటి పార్టీ ఇక్కడ అడుగుపెడితే, శెట్టిబలిజలంతా ఏకమై తొక్కి పడేస్తారంటూ మంత్రి నిప్పులు చెరిగారు. చివరగా ఆయన మాజీ సీఎం వైఎస్ జగన్ పైన కూడా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ ప్రస్తుతం తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారని, ఆ గందరగోళం నుంచి బయటపడాలంటే యోగా ఒక్కటే మార్గమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో హైఅలర్ట్.. కర్రెగుట్ట అడవుల్లో గెరిల్లా పోరు

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో మరోసారి తుపాకుల మోత, బాంబు పేలుళ్లతో దద్దరిల్లుతోంది. మావోయిస్టు అగ్రనేతలే లక్ష్యంగా భద్రతా బలగాలు చేపట్టిన భారీ సెర్చ్ ఆపరేషన్ ప్రస్తుతం ఉత్కంఠ రేపుతోంది. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్ట అడవుల్లో బలగాలు, మావోయిస్టుల మధ్య గెరిల్లా తరహా పోరు కొనసాగుతోంది.

బంకర్లు ధ్వంసం.. మందుపాతరలు నిర్వీర్యం

మావోయిస్టులు నిర్మించుకున్న రహస్య బంకర్లను కోబ్రా దళాలు గుర్తించి తాజాగా నేలమట్టం చేశాయి. జెల్ల, తడపాల, డోలి అటవీ ప్రాంతాలను జోరుగా కూబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ క్రమంలో బలగాలను టార్గెట్ చేస్తూ మావోయిస్టులు అమర్చిన పలు మందుపాతరలను బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ చాకచక్యంగా నిర్వీర్యం చేస్తున్నారు. కర్రెగుట్ట ప్రాంతంలో భారీగా పేలుళ్ల శబ్దాలు వినిపిస్తుండటంతో స్థానిక గిరిజన గ్రామాలు భయాందోళనకు గురవుతున్నాయి.

కంటిమీద కునుకు లేకుండా..

అడవుల్లో అంగుళం అంగుళాన్ని భద్రతా దళాలు కంటిమీద కునుకు లేకుండా సోదా చేస్తున్నట్లుగా తెలుస్తోంది. డ్రోన్ల సాయంతో మావోయిస్టుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సరిహద్దు దాటి చొరబడకుండా అటు ఛత్తీస్‌గఢ్ పోలీసులు, ఇటు తెలంగాణ గ్రేహౌండ్స్ దళాలు సమన్వయంతో జాయింట్ కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. మిగిలి ఉన్న అగ్రనేతలు కూడా చిక్కితే మావోయిస్టుల సాయుధ పోరాటానికి ఎండ్ కార్డు పడుతుందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. ఇక మావోయిస్టు పార్టీ తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీ బడే చొక్కారావు అలియాస్ దామోదర్ జాడ కోసం కర్రెగుట్ట ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక జార్ఖండ్‌లోని అత్యంత ప్రమాదకరమైన శరందా అటవీ ప్రాంతంలో మిసిర్ బేస్రా కోసం కోబ్రా దళాలు గాలిస్తున్నాయి.

# తిరుమల లడ్డూ వివాదం.. ఏకసభ్య కమిటీ విచారణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

ద

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారనే వివాదం మరోసారి సుప్రీంకోర్టు గడప తొక్కింది. సిట్ విచారణ నివేదిక అనంతరం ఏపీ ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రత్యేకంగా ఒక ఏకసభ్య కమిటీని నియమించడాన్ని సవాల్ చేస్తూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ సుప్రీం ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టి సంచలన తీర్పును వెలువరించింది. తిరుమల లడ్డూ కేసులో ఏపీ ప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిటీ దర్యాప్తు కొనసాగించవచ్చని ధర్మాసనం తేల్చి చెప్పింది. అదేవిధంగా ఆ ప్రత్యేక కమిటీ ఓవర్‌లాపింగ్ కిందికి రాదని కోర్టు స్పష్టం చేసింది.

కాగా, ఇప్పటికే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేసిన తరుణంలో, మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం మరో కమిటీని నియమించడంపై సుబ్రహ్మణ్య స్వామి తీవ్ర అభ్యంతరం వ్యక్తం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, సిట్, సీబీఐ, టీటీడీ లను ప్రతివాదులుగా చేర్చారు. సీబీఐ నేతృత్వంలోని సిట్ సమర్పించిన ఛార్జిషీట్‌లో తిరుమల లడ్డూ తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని పేర్కొన్నారు. అయితే సింథటిక్ నెయ్యి, పామాయిల్ వంటి పదార్థాలతో భారీ ఎత్తున కల్తీ జరిగిందని వెల్లడించారు. ఈ నివేదికపై తదుపరి చర్యల కోసం ప్రభుత్వం ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయగా.. అది సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని సుబ్రమణ్య స్వామి పిటిషన్ దాఖలు చేయడం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే.

# ఢిల్లీలో రెండు ప్రముఖ పాఠశాలలకు బెదిరింపు మెయిల్స్

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో మరో సారి బాంబు బెదిరింపులు కలకలం గా మారాయి. సోమవారం ఉదయం.. రెండు పాఠశాలలకు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ధౌలా కువాన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, లోధి రోడ్డులోని ఎయిర్ ఫోర్స్ బాల్ భారతి స్కూల్ ఈ బెదిరింపులను అందుకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా సంస్థలు అప్రమత్తమై భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి.

బెదిరింపు ఈమెయిల్స్ అందిన వెంటనే పాఠశాల యాజమాన్యాలు అధికారులకు సమాచారం అందించాయి. ముందస్తు జాగ్రత్తగా రెండు పాఠశాలల ప్రాంగణాలను ఖాళీ చేయించి, విద్యార్థులను, సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఢిల్లీ పోలీసులతో పాటు బాంబు డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. పాఠశాలల చుట్టుపక్కల ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ప్రస్తుతానికి తనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఈమెయిల్స్ ఎక్కడి నుండి వచ్చాయి. పంపినవారు ఎవరు అనే కోణంలో సైబర్ సెల్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. కాగా ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులోకి రావాల్సి ఉంది.

# కిష్త్వార్‌లో ఆపరేషన్ త్రాషి-I విజయవంతం

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): జమ్మూ కశ్మీర్ లోని కిష్త్వార్ ఆదివారం ఆపరేషన్ త్రాషి-1 నిర్వహించి ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చిన విషయం తెలిసిందే. ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిసిన ఈ ఆపరేషన్ పట్టుదల, స్పష్టమైన ఆలోచన, సరైన ప్రణాళికకు ఒక చక్కని ఉదాహరణ అని మేజర్ జనరల్ ఏపీఎస్ బాల్ అభివర్ణించారు. గత కొన్ని నెలలుగా అన్ని భద్రతా దళాలు, ఏజెన్సీలు సమగ్ర విధానం తో చేసిన అవిశ్రాంత కృషి వల్లనే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో జవాన్ల నుండి ఉన్నతాధికారుల వరకు అందరూ ఎంతో సమన్వయంతో, ప్రశాంతంగా, సమిష్టిగా పని చేయడం వల్లే ఈ ఆపరేషన్ నిర్ణయాత్మక విజయాన్ని అందుకుందని తెలిపారు. ఈ ఆపరేషన్ యొక్క అతిపెద్ద విజయం ఏమిటంటే, మన సైన్యానికి ఎటువంటి ప్రాణనష్టం, గాయాలు కాకుండా లక్ష్యాన్ని పూర్తి చేయడం. అయితే, ఈ ఆపరేషన్‌ను మొదట ప్రారంభించి, వీరోచితంగా పోరాడిన శునకం 'టైసన్' ఈ క్రమంలో ప్రాణత్యాగం చేసింది. టైసన్ మినహా మన దళాలన్నీ సురక్షితంగా ఉన్నాయని ఆయన ధృవీకరించారు. ఈ ఆపరేషన్ విజయంలో డీజీపీ, ఆర్మీ కమాండర్ నుంచి అట్టడుగు స్థాయి సైనికుల వరకు ప్రతి ఒక్కరి సహకారం ఉందని మేజర్ జనరల్ ఏపీఎస్ బాల్ మీడియాకు చెప్పుకొచ్చారు.

# మూడో ప్రపంచ యుద్ధం మొదలైంది : జెలెన్‌స్కీ

మొదటి పేజీ తరువాయి

అవన్నీ అతియోశక్తి మాటలు : రష్యా

ఈ వ్యాఖ్యలపై రష్యా అధ్యక్షుడువ్లాదిమిర్ పుతిన్ నేతృత్వంలోని క్రెమ్లిన్ ప్రతిస్పందిస్తూ.. "మూడో ప్రపంచ యుద్ధం" అనే మాట అతిశయోక్తి అని పేర్కొంది. అయితే యూరోపియన్ నాయకులు ఉక్రెయిన్‌కు అదనపు సైనిక సహాయం అందించే దిశగా చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. అమెరికా కాంగ్రెస్‌లో కూడా ఉక్రెయిన్ ప్యాకేజీలపై చర్చలు మళ్లీ వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీ వ్యాఖ్యలు భవిష్యత్తుపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెంచాయి. అంతర్జాతీయ భద్రత, నాటో విస్తరణ, రష్యా-చైనా సంబంధాలు వంటి అంశాలు మళ్లీ ప్రధాన చర్చాంశాలుగా మారాయి. జెలెన్‌స్కీ ఈ తాజా ఇంటర్వ్యూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కేవలం ఇరు దేశాలకే పరిమితం కాకుండా గ్లోబల్ రాజకీయ సమీకరణాలను మార్చే స్థాయికి చేరిందనే విషయం స్పష్టం అవుతోంది.

# డ్రగ్ డాన్ ఎల్ మెన్చో హత్య.. మంటల్లో తగలబడుతోన్న మెక్సికో

మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం పరిస్థితులు బాగోలేనందున ప్రజలు ఎవరూ ఇళ్లల్లోంచి బయటకు రావొద్దని జాలిస్కో గవర్నర్ పాబ్లో లెమస్ కోరారు. ప్రజా రవాణాను నిలిపివేశారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో జీవిస్తోందని హెచ్చరించారు.

భారతీయులకు అలర్ట్..

మెక్సికోలో అల్లర్ల నేపథ్యంలో భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం హింసాత్మక పరిస్థితుల దృష్ట్యా మెక్సికోలో భారత పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఇళ్లల్లోనే ఉండాలనిని పేర్కొంది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, స్థానిక అధికారుల అప్‌డేట్లను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపింది. సాయం కోసం రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.

# ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో భారీ స్కామ్.. ఒక్కసారిగా షేర్లు ఢమాల్

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. దీంతో పెట్టుబడిదారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో బ్యాంక్ షేర్లు ఒక్కసారిగా కుప్పకూలి పోయాయి. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచ్‌లో రూ. 590 కోట్ల మేర ఫ్రాడ్ బయటపడింది. ఈ మోసం హర్యానా ప్రభుత్వం సంబంధిత ఖాతాలతో కలిసినట్టు బ్యాంక్ తెలియజేసింది. దీంతో ఇవాళ (ఫిబ్రవరి 23న) ట్రేడింగ్ ప్రారంభం కాగానే ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్ ధర 20 శాతం వరకు పడిపోయి ఒక్కో షేర్ రూ. 66.85కి చేరుకుంది. నిన్న ముగింపు ధర రూ. 83.57 కాగా, సోమవారం షేర్ రూ. 75.21 దగ్గర ప్రారంభమైంది. అంటే ఓపెనింగ్ నుంచే దాదాపు 10 శాతం నష్టంతో ట్రేడింగ్ స్టార్ట్ అయింది.

ఈ స్కామ్ గుర్తించిన వెంటనే హర్యానా ప్రభుత్వం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తో పాటు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌ను ప్రభుత్వ పనుల ప్యానెల్ లిస్ట్ నుంచి తొలగించింది. ఇకపై ప్రభుత్వ లావాదేవీల కోసం ఈ బ్యాంకులను ఉపయోగించమని తేల్చి చెప్పింది. బ్యాంక్ రిలీజ్ చేసిన ప్రకటనలో నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్టు పేర్కొనింది. అలాగే స్వతంత్ర సంస్థ ద్వారా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించనున్నట్టు వెల్లడించింది. బ్యాంక్ ఫైలింగ్ ప్రకారం, హర్యానా సర్కార్ లోని ఒక విభాగం నుంచి వచ్చిన సమాచారంతో మొదట అంతర్గత విచారణ చేపట్టగా.. ఆ సమయంలో చండీగఢ్ బ్రాంచ్‌లో కొందరు ఉద్యోగులు మోసపూరితంగా వ్యవహరించినట్టు తేలింది. ఈ వ్యవహారంలో ఇతర వ్యక్తులు లేదా సంస్థలు కూడా ఉండే ఛాన్స్ ఉందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది.

# రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ అరెస్ట్

న్యూస్ డెస్క్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ను గుంటూరు నగరంపాలెం పోలీసులు బీహార్‌లో అరెస్ట్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రఘురామకృష్ణరాజును అరెస్ట్ చేసిన సమయంలో, కస్టడీలో ఆయనపై అమానుషంగా భౌతిక దాడి జరిగిందని నమోదైన కేసులో సునీల్ నాయక్ నిందితుడిగా ఉన్నారు. అప్పట్లో సీఐడీ విభాగంలో పనిచేసిన ఆయన, రఘురామపై జరిగిన దాడిలో కీలక పాత్ర పోషించారనే ఆరోపణలు ఉన్నాయి.

అయితే, తాజాగా కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులకు సునీల్ నాయక్ బీహార్‌లో తలదాచుకున్నట్లుగా విశ్వసనీయవర్గాల ద్వారా పక్కా సమాచారం అందింది. దీంతో గుంటూరు నగరంపాలెం పోలీసుల స్పెషల్ టీమ్ బీహార్ వెళ్లి ఆయనను అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయనను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులపై విచారణ జరుగుతుండగా.. సునీల్ నాయక్ అరెస్ట్ కావడం రాష్ట్ర రాజకీయాలతో పాటు అటు పోలీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# అమెరికా-ఇరాన్ మధ్య కమ్ముకున్న యుద్ధ మేఘాలు భారత ఎంబసీ హెచ్చరికలు

మొదటి పేజీ తరువాయి

స్థానిక వార్తా మాధ్యమాలను గమనిస్తూ, పరిస్థితులపై అప్డేట్స్ తెలుసుకోవాలని సూచించింది. పాస్‌పోర్ట్, వీసా, ఇతర గుర్తింపు కార్డులు ఎప్పుడూ సులభంగా అందుబాటులో ఉంచుకోవాలని స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు ఎంబసీ హెల్ప్‌లైన్ నంబర్లు కూడా వెల్లడించింది: +98 912 810 9115, +98 912 810 9109, +98 912 810 9102, +98 993 217 9359. మరోవైపు భారత ప్రభుత్వం ఇప్పటికే ఇరాన్‌కు నాన్-ఎసెన్షియల్ ట్రావెల్‌ను నిషేధించింది.

అమెరికా-ఇరాన్ యుద్ధ టెన్షన్లు: ప్రస్తుతం అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు అత్యంత తీవ్ర దశకు చేరుకున్నాయి. గత ఏడాది జూన్ 2025లో జరిగిన 12 రోజుల యుద్ధం తర్వాత మళ్లీ ఇరాన్ లో యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. ప్రధానంగా న్యూక్లియర్ డీల్ చర్చలే ఈ సంక్షోభానికి కేంద్రబిందువుగా మారాయి. జెనీవాలో ఓమన్ మధ్యవర్తిత్వంతో జరుగుతున్న ఇండైరెక్ట్ చర్చలు ఇంకా ఫలితం ఇవ్వలేదు. ఫిబ్రవరి 26న మూడో రౌండ్ చర్చలు జరగనున్నాయి. అమెరికా "జీరో ఎన్‌రిచ్‌మెంట్" అంటే ఇరాన్ యురేనియం ఎన్‌రిచ్ చేయకూడదని కోరుతోంది. ఇరాన్ ఈ డిమాండ్‌ను పూర్తిగా తిరస్కరించింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఫిబ్రవరి 20న ఇరాన్‌కు 10-15 రోజుల గడువు ఇచ్చి, డీల్ కుదరకపోతే "really bad things" జరుగుతాయని హెచ్చరించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది. మధ్యప్రాచ్యంలో అమెరికా భారీ సైనిక సమీకరణ చేపట్టింది. రెండు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్స్ అయిన USS Abraham Lincoln, USS Gerald R. Ford ను ఇప్పటికే మోహరించాయి. ఇరాన్ న్యూక్లియర్ సైట్లు, బాలిస్టిక్ మిస్సైల్ కేంద్రాలు, IRGC బేస్‌లపై దాడులకు సిద్ధంగా ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

ఇక ఇరాన్ కూడా యుద్ధానికి సై అంటోంది. సాటిలైట్ చిత్రాల ప్రకారం భూగర్భ బంకర్లు, మిస్సైల్ కేంద్రాలను బలోపేతం చేస్తోంది. స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ వద్ద రష్యాతో కలిసి నేవల్ ఎక్సర్‌సైజ్ నిర్వహించడం గ్లోబల్ ఆయిల్ సరఫరాపై ఒత్తిడి తీసుకురావడమేనని భావిస్తున్నారు. టెహ్రాన్‌లో విద్యార్థుల ఆందోళనలు రెండో రోజు కొనసాగుతుండటం దేశీయ ఒత్తిడిని పెంచుతోంది. ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ "ఎలాంటి పరిస్థితికైనా సిద్ధంగా ఉన్నాం" అని ప్రకటించారు. మొత్తం పరిస్థితి రోజుకో మలుపు తిరుగుతోంది. చర్చలు విఫలమైతే సైనిక దాడులు.. ముఖ్యంగా న్యూక్లియర్, మిస్సైల్ కేంద్రాలపై అమెరికా విరుచుకుపడే అవకాశం ఉందని అంతర్జాతీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కరీంనగర్‌లో తెలంగాణ జాగృతి మహిళల దర్నాకు పిలుపు




తెలుగు గళం న్యూస్ కరీంనగర్, ఫిబ్రవరి 23: మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా శాఖ ప్రకటించింది.ఈ మేరకు తెలంగాణ జాగృతి మహిళ విభాగం సమావేశం జిల్లా జాగృతి కార్యాలయంలో జరిగింది.సమావేశానికి జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. మహిళలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 25వ తేదీ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దర్నా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇవ్వాల్సిన రూ.2,500 సాయం ఇప్పటికీ అందలేదని, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ అమలులో లేదని పేర్కొన్నారు. అలాగే చేయూత పథకం కింద రూ.4,000 పింఛన్, విద్యార్థినులకు స్కూటీలు అందజేస్తామని ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని విమర్శించారు.అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచినా మహిళలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించే దర్నాకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి జిల్లా జాగృతి మహిళ విభాగం అధ్యక్షురాలు అక్కం శివరాణి అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, పిన్నింటి సంగీతా రెడ్డి, జంగ అపర్ణ, ఐలా ప్రసన్న, కాంతాల రోజారెడ్డి, నవ్వ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ న్యాయవేదిక భవన నిర్మాణానికి శుభారంభం

### స్లాబ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి




తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఫిబ్రవరి 23: గ్రామంలో ప్రజలకు వేగవంతమైన, సులభమైన న్యాయసేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న గ్రామ న్యాయవేదిక భవన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కూడలిలో నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించిన స్లాబ్ పనులను స్థానిక సర్పంచ్ మరియు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి శు భారంభం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థుల మధ్య తలెత్తే చిన్నచిన్న వివాదాలు, భూమి సంబంధిత సమస్యలు, కుటుంబ తగాదాలు వంటి అంశాలకు గ్రామ స్థాయిలోనే పరిష్కారం చూపే వేదికగా ఈ న్యాయవేదిక పనిచేస్తుందని తెలిపారు.గ్రామ ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, సమయం మరియు ఖర్చు ఆదా అయ్యే విధంగా ఈ భవనం ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.భవనం నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ పనులు జరగాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజు, పంచాయతీ కార్యదర్శి హరీష్, మాజీ సర్పంచ్ అన్నెపు పద్మా అశోక్, గుజ్జరి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు ఎం.డి. ఆజ్మియ, వార్డ్ సభ్యులు కూరపాటి విజయ్ కుమార్, ఎం.డి. అంకుష్, సోన్నాయిల నాగరాజు, గుండెబోయిన రాజు, ఎం.డి. కాశిమ్, నరేందర్ రెడ్డి, కశిరబోయిన రాజు, పొట్లచెర్ల అనిల్ తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.గ్రామ న్యాయవేదిక భవనం పూర్తయిన తర్వాత గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణం మరింత బలోపేతం అవుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటిన మన్నేపల్లి కుటుంబ సభ్యులు

### ఖమ్మం నేత్రనిధికి నేత్రాలు దానం

### నేత్రదాన ప్రశంసా పత్రం మరియు జ్ఞాపిక అందజేత



తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 23, ఖమ్మం జిల్లా : గార్ల మండలం, కొత్త పోచారం గ్రామానికి చెందిన మన్నేపల్లి పూర్ణ చందర్ రావు ఇటీవల మృతి చెందడంతో ఖమ్మం నేత్రనిదికి నేత్రాలు దానం చేసి మన్నేపల్లి కుటుంబ సభ్యులు మానవత్వం చాటుకున్నారు. సోమవారం జరిగిన పూర్ణచందర్ రావు దశదిన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులకు నేత్రదాన ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికను, ఖమ్మం నేత్రనిధి బాధ్యులు పగడాల నాగేశ్వరావు, ఐ డొనేషన్ కౌన్సిలర్ పోరండ్ల హరి ప్రసాద్ గార్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ పత్రిక ఖమ్మం మాజీ జనరల్ మేనేజర్ మన్నేపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నేత్రదాన ప్రాముఖ్యతను వివరిస్తూ మరియు నేత్రదానం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అందరూ సమాజం మీద అవగాహనతో నేత్రాలు, అవయవాలు, బాడీ వంటివి వైద్య కళాశాలకు డొనేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆఫీసు ఇంచార్జి ఆర్.ప్రకాష్, స్వేచ్ఛ టీవీ రిపోర్టర్ చింతా కొండలు, మన్నేపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు పెంచాలి

**ఎడిషన్ సెంటర్లకు నాలుగు కార్డుల విధానం సరికాదు**

**గతంలో మాదిరి అందరికీ కార్డులు ఇవ్వాలి**

**డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే చర్యలను ఖండిస్తున్నాం**

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి, డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కార్యదర్శి అచ్చిరెడ్డి**

**కలెక్టర్ అనుదీప్ కు వినతి... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ**




తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 23, ఖమ్మం జిల్లా : డెస్క్ జర్నలిస్టులకు గతంలో మాదిరి అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ కార్యదర్శి కేతిరెడ్డి అచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేసే చర్యలను ఖండించాలని కోరారు. డీజేఎఫ్ టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టికి వినతి పత్రం సమర్పించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనికి ముందు డీ జే ఎఫ్ టీ తో కలిసి, టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.

డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దు

డెస్క్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించి అన్యాయం చేయొద్దని ఖదీర్, శ్రీనివాసరెడ్డి, అచ్చిరెడ్డి కోరారు. జీవో 252 ద్వారా అక్రిడిటేషన్లను పెంచుతున్నట్టే పెంచుతూ.. రకరకాల కొర్రీలు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల కుదించటాన్ని తీవ్ర అన్యాయంగా పరిగణిస్తున్నామని తెలిపారు. డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే విధంగా అక్రిడిటేషన్ల కార్డుల కేటాయింపులు ఉండటం సమంజసం కాదన్నారు. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. గతంలో ప్రతి జిల్లా (33 జిల్లాలు)కు ఐదుగురికి, ఎడిషన్ జర్నలిస్టులందరికీ అడ్రెడిటేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు, కేవలం ఎడిషన్ సెంటర్ కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రెడిటేషన్లకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేరువేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు సలుగురికి పైగా సబ్ ఎడిటర్లు ఉంటారని చెప్పారు. ఒక్కో ఎడిషన్లో మూడు నుంచి ఆరు జిల్లాలున్నాయని వాటికి అనుగుణంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం ఎడిషన్ కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్చార్జిలకు కూడా అక్రెడిటేషన్లు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. అక్రిడిటేషన్ లు లేని కారణంగా డెస్క్ జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని, విధులు ముగించుకొని అర్ధరాత్రి ఇండ్లకు చేరే డెస్క్ జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని



పరిస్థితి ఉందని, అలాంటప్పుడు వారికి అక్రిడిటేషన్లు లేకపోతే రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రకరకాల కొర్రీలతో అక్రిడిటేషన్లు కుదించటం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపి, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాఘవేంద్ర మూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎన్. మధుశ్రీ, జానీపాషా, డీజేఎఫ్ టీ నాయకులు వీసారపు అంజయ్య, బంకా వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, ప్రసాద్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చింతకాని ప్రసాద్, అర్షద్, గోపీ, షకీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి స్టార్ అవార్డులు



తెలుగు గళం న్యూస్ ఐనవోలు/ఫిబ్రవరి 23: హనుమకొండ జిల్లా: కలెక్టర్ కార్యాలయం కార్యాలయంలో 108 ఆఫీసులో ప్రజలకు ఏదైనా ఆపద వస్తే వెంటనే గుర్తొచ్చేది 108 సర్వీస్ అలా ఒక కేసు రాగానే 30 సెకండ్లలో బయలుదేరి 10 నిమిషాలలో ఘటన స్థలానికి చేరుకొని మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడడంలో దిట్ట 108 సిబ్బంది. స్టార్ అవార్డులు పొందిన వారిలో అయినవోలు మండలానికి చెందిన 108 సిబ్బంది. అలా కొన్ని ప్రాణాలు కాపాడడంలో అయినవోలు మండలానికి చెందిన 108 సిబ్బందికి స్టార్ అవార్డు పొందారు ఏనుగుల రాజు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అత్యుత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ మరియు జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ అవార్డులు పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణకు,దోమల మందు పిచికారి చేపిస్తున్న కౌన్సిలర్



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: వేసవి ఆరంభంలో దోమల బెడద అధికమవుతుండడంతో ప్రజా ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకుంటుందని 14వ వార్డు కౌన్సిలర్ జాటోతు సురేష్ నాయక్ అన్నారు. వేసవికాలం ప్రారంభం కావడంతో 14వ వార్డుల్లో దోమల స్వైర విహారం పెరుగుతుండడంతో మున్సిపాలిటీ తరఫున కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నామన్నారు. పారిశుద్ధ్యంలో ఒక భాగమైన ఫాగింగ్ ఇకపై నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్ని విధాల మేలు చేకూరడంతోపాటు ఆరోగ్య సంరక్షణ పరిసరాల పరిశుభ్రత కూడా క్రమం తప్పకుండా చేయిస్తామన్నారు. వాడు వాసులు కూడా వ్యక్తిగత పరిశుభ్రత తో పాటుగా పరిసరాల పరిశుభ్రత కూడా బాధ్యతగా తీసుకొని ఇంటి పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చెత్త బండ్లలో డంపు చేయాలని సూచించారు. 14 వ వార్డు అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు సేవకుడిలా పనిచేస్తానన్నారు.

## మోగి పురుగు నివారణపై బేయర్ కంపెనీ క్షేత్ర ప్రదర్శన

### బికోట,వయగో పనితీరుపై రైతులకు అవగాహన



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వరి పంటలో మోగి పురుగు నివారణకు సంబంధించిన క్షేత్ర ప్రదర్శనను బేయర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు.రైతులకు శాస్త్రీయ విధానాల్లో పంట రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ ప్రదర్శన చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.వరి నాటిన 15 రోజుల దశలో బికోట, 35 రోజుల దశలో వయగో వినియోగించిన పొలాన్ని పరిశీలించిన రిటైలర్లు, రైతులు మొగి పురుగు ప్రభావం లేకపోవడం గమనించారు. పంటలో బలమైన వేరు వ్యవస్థ, అధిక పిలకలు, పచ్చగా ఆరోగ్యవంతమైన పెరుగుదల కనిపించిందని వారు అభిప్రాయపడ్డారు. సుమారు 45 మంది రిటైలర్లు పాల్గొని పంటను ప్రత్యక్షంగా పరిశీలించి తమ అనుభవాలను పరస్పరం పంచుకున్నారు.దీర్ఘకాలికంగా మోగి పురుగు నివారణకు సమగ్ర నిర్వహణ పద్ధతులు అవసరమని, సరైన దశలో శాస్త్రీయ సలహాలతో ఉత్పత్తుల వినియోగం వల్ల మంచి ఫలితాలు సాధ్యమవుతాయని కార్యక్రమంలో నిపుణులు వివరించారు. రైతులు ప్రదర్శనపై సానుకూల స్పందన వ్యక్తం చేస్తూ ఇలాంటి క్షేత్ర స్థాయి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంపెనీ మార్కెటింగ్ ఛాంపియన్ విక్రమ్ రెడ్డి, సి.సి.ఎం శివేష్ రెడ్డి, ఏరియా సూపర్వైజర్ అన్నారపు రమణారెడ్డి పాల్గొని పంట సంరక్షణపై సాంకేతిక వివరాలను వివరిస్తూ రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమం సమాచారభరితంగా,రైతులకు ప్రయోజనకరంగా సాగింది.

## నాగర్ కర్నూలు ఘటనపై విచారణ చేయాలి

### తాళ్లూరి రామారావు(రజక సేవా సంఘం జిల్లా నేత)

### పెత్తందారుల దాస్టికానికి అడ్డు కట్ట వేయాలి"



సత్తుపల్లి,ఆర్ సి, ఫిబ్రవరి 23 (తెలుగుగళం) న్యూస్: నాగర్ కర్నూలు జిల్లాలో ఇటీవల దేవాలయంలో దర్శనానికి వెళ్లిన రజక కుటుంబం పై అగ్ర కుల పెత్తందారులు దాడి చేసి పసికందు మరణానికి కారకులైన ఘటన పాఠకులకు విదితమే.అట్టి వారిపై విచారణ చేసి శిక్షించాలని సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశిలోని అడసర్లపాడు గ్రామంలో రజక సేవాసంఘం ఖమ్మంజిల్లా నేత తాళ్లూరి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెత్తందారులు లాస్ట్ కాడికి అడ్డుకట్ట వేయాలని లేకుంటే బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల దురంకారులను వెంటనే అరెస్టు చేయాలి

**ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు ఫైల్ చేసి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి**

**కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్**



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఫిబ్రవరి 23: వరంగల్ జిల్లా:పర్వతగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత దారుణంగా కాలితో తన్ని హత్య చేసిన అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం తో పాటు హత్య నేరం కింద కేసు నమోదు చేసి నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర దేశంలో నేటికీ దళిత గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాల మీద దాడులు హత్యలు, అత్యాచారాలు సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నాయని పండుగలు ఉత్సవాలలో కులవ్యక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య విద్వేషం సృష్టించి దేవుని దగ్గర అందరం సమానం కాదని ఈ సంఘటన నిరూపిస్తుంది. ఈ ఘటనలో బాధితులపై కేసు పెట్టి బాధ్యులను అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటు. పోలీసులు హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దుండగులపై అత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టి దుండగులను అరెస్టు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ ఇతర సామాజిక సంఘాలను కలుపుకొనిఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




తెలుగు గళం న్యూస్ రేగొండ: రంగయ్యపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2011--12 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.రేగొండ మండలంకు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రత్యేకంగా సత్కరించారు.అప్పటి ఉపాధ్యాయులు గడ్డం దాస్, బండి ఉప్పలయ్య, ఛల్లా కృష్ణారెడ్డి, కిరణ్ కుమార్, డింగరి శ్రీమన్నారాయణ చారి, శంకర్ రావు, జగన్ మోహన్, రవికుమార్, రమేష్, ధనలక్ష్మి, సమతా, కల్యాణి మరియు అటెండర్ పాషాను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.తమ జీవితాలలో విద్యాబోధనతో మార్గదర్శకులైన గురువుల పాత్ర అమూల్యమని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.సమ్మేళనంలో బాపూరావు, సాయి, రాజు, రమేష్, పరశురామ్, అన్వేష్, సురేష్, నరేష్, ఆగరెడ్డి, సతీష్, కుమారస్వామి, ప్రశాంత్, నవీన్, అనిల్, శ్రీనివాస్, స్రవంతి, శారదా, నగ్మా, స్వప్న, ఉమా, శివాని, శ్రీజ, సోని, మమత, సుష్మిత, రమ, మౌనిక తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.స్నేహసంబంధాలను కొనసాగిస్తూ సమాజ సేవా కార్యక్రమాల్లో కూడా భాగస్వామ్యం కావాలని, పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఆప్యాయతభరిత వాతావరణంలో ముగిసింది.

# పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**స్ట్రామ్ డ్రైయినేజీ నిర్మాణంతో పట్టణ ప్రజలకు మేలు**

**రూ.4కోట్లతో రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం**

**మరిపెడ మునిసిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: స్ట్రోం డ్రైనేజీతో పారిశుధ్య కష్టాలు తీరనున్నాయని, కాంట్రాక్టర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మరిపెడ మునిసిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ లోని మునిసిపల్ పార్క్ రోడ్ నుంచి కార్గిల్ సెంటర్ వరకు సుమారు రూ.2కోట్లతో మంజూరైన స్ట్రోం డ్రైనేజీ నిర్మాణ పనులను 14 వార్డు కౌన్సిలర్ జాటోతు సురేష్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. పట్టణ అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు అహర్నిషలు కృషి చేస్తూ, ఫైనాన్స్ క్లీయరెన్స్ చేయిస్తున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోడ రవి, గంధసిరి భిక్షపతి, అలువాల ఉపేందర్, యువ నాయకులు యాకన్న, సాయి, మునిసిపాలిటీ వర్క్ ఇన్ స్పెక్టర్ వెంకట్ లాల్ తదితరులున్నారు.

# నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెరలో రజకులపై జరిగిన దాడిలో 2 నెలల పసికందు మౌనిక మృతి చెందడం చాలా బాధాకరం

**దానికి కారణమైన వాళ్ళని శిక్షించాలి**

**తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పి.ఆర్.దేవి**



తెలుగు గళం న్యూస్ ఖమ్మం పట్టణం/ ఫిబ్రవరి 23, ఖమ్మం జిల్లా : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో జరిగిన సంఘటనలో మృతి చెందిన 2 నెలల చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని నిందితులకు శిక్ష పడేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పి.ఆర్.దేవి పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికీ అణగారిన వర్గాలపై దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. అగ్రవర్ణాలు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో దేవుడి దర్శనానికి వచ్చిన (బీసీ) చాకలి కులానికి చెందిన రజక కుటుంబీకులను మానసికంగా ఇబ్బందులకు గురిచేసి వారిపై చేసిన దాడిని రాష్ట్రంలో ఎస్సీ , ఎస్టీ , బీసీ ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకులు కటకం వెంకటలక్ష్మి, చిప్ప సత్యవతి, వరద లలిత, తిప్పర్తి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయించాలి

**మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగడాల నాగేశ్వరరావు**



తెలుగు గళం న్యూస్ ఖమ్మం పట్టణం/ ఫిబ్రవరి 23, ఖమ్మం జిల్లా : రాష్ట్ర ప్రభుత్వం వచ్చే 2026- 27 సంవత్సర ప్రణాళిక బడ్జెట్లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగడాల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే లో ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా మత్స్యశాఖ అధికారి గార్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియో పెండింగ్ లో ఉన్న 986 కేసులకు ఈ బడ్జెట్లో నగదు కేటాయించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని, మత్సకార కుటుంబాల జీవిత భద్రతకు ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియో రూ.20 లక్షలకు పెంచాలి, అనారోగ్యం గుండెపోటు ఇతర వ్యాధులతో. చనిపోయిన వారికి కూడా వర్తింప చేయాలి తక్షణ ఆర్థిక సహాయం కింద రెండు లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని, ప్రతి మత్స్య సొసైటీ జల వనరులకు సరిపడేంత చేప పిల్లలు / రొయ్య పిల్లలు కొనుగోలు కోసం 100% సబ్సిడీతో నేరుగా మత్స్య సొసైటీ ఖాతాలోనే నగదు జమ చేయాలి, టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని, మత్స్యమిత్ర మహిళా గ్రూపుల స్కీమును పునరుద్ధరించాలి. ప్రతి గ్రూపుకు ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని, మత్స్యకార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు డి. శ్రీనివాస్, ఎస్. కృష్ణారావు, ఆర్. ప్రకాష్, చింత కొండల్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ ముంగి రమేష్ 9వ వర్ధంతి




తెలుగు గళం న్యూస్, గార్ల ఫిబ్రవరి 23, మహబూబాబాద్ జిల్లా: సిపిఐ మద్దివంచ శాఖ మాజి కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ ముంగి రమేష్ 9వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్తూపం వద్ద సిపిఐ మద్దివంచ శాఖా ఆద్వర్యంలో పూల మాలలు వేసిఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, రాగం రమేష్, దూపాటి జనార్ధన్, రాగం సత్యం, గుగులోత్ భీమ్లు, పొన్నం వెంకన్న, చిటాకుల రాములు, తోకల పుల్లయ్య, రాగం రాము, ఇరుగు వెంకటేష్, పొన్నం సదా, దొడ్ల రాంబాబు, సంఘం వినోద్, ఇరుగు అనిల్, భైరి శ్రీనివాస్ సభ్యులు ముంగి సాయి, ముంగి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్‌లో నేడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 23: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు తహాశీల్దార్ కార్యాలయం ప్రకటించింది.శివునిపల్లి గ్రామంలోని పద్మావతి గార్డెన్స్‌లో ఉదయం నుండి కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.బంజారా సమాజానికి చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి ఘనపూర్ స్టేషన్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై జయంతి వేడుకలను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ ఆశయాలు, సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక సభ ఏర్పాటు చేయనున్నారు.స్టేషన్ ఘనపూర్ మండలంలోని బంజారా మిత్రులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహాశీల్దార్ కోరారు.

# నాగర్ కర్నూల్ కుల దురాగతంపై ఆగ్రహం : అమీర్‌పేట్‌లో క్యాండిల్ ప్రదర్శన




తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 23: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బాలికపై జరిగిన కుల దురాగత దాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమీర్‌పేట్ మైత్రివనం చౌరస్తాలో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నిరసనకారులు బాధిత బాలికకు తక్షణ న్యాయం చేయాలని, దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పెద్దఎత్తున ప్రజలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు కె. యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో కుల ఆధారిత దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కుల వివక్ష, కుల దురాగతాలు ప్రజాస్వామ్య విలువలకు మచ్చగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి అమానుష ఘటనలను సమాజం మొత్తం ఐక్యంగా ఎదుర్కొనాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.సిఐటియు నాయకులు రాపర్తి అశోక్ మాట్లాడుతూ కులంకార హత్యలు, కుల వివక్షాత్మక దాడులు ఆగాలంటే ప్రజలు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, దోషులకు చట్టపరమైన కఠిన శిక్షలు విధించాలని, బాధిత కుటుంబానికి పూర్తి రక్షణతో పాటు తగిన పరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సింహాచలం, ఉపేందర్, దండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. చివరగా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, కుల దురాగతాలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం ఐక్యంగా నిలవాలని నేతలు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ రాజ్యంలో బహుజనులకు రక్షణ లేదా


**బీసీ పసి బిడ్డ ప్రాణాలు తీసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి**

**మడిపడిగ చంద్రశేఖర్. బిఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు**



తెలుగు గళం న్యూస్ జనగామ ఫిబ్రవరి 23: ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బహుజనుల ప్రాణాలకు రక్షణ లేదని బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ విమర్శించారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల బీసీ చాకలి బిడ్డ ప్రాణాలు బలిగొన్న ఆధిపత్య వర్గాల వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.హోం శాఖను తన వద్దే పెట్టుకొని పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతకాకుంటే తక్షణమే రాజీనామా చేయన్నారు.రాష్ట్రంలో బహుజన కులాల పై దాడులు,దౌర్జన్యాలు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు.బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం చేసి రక్షణ కల్పించాలన్నారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే బహుజనులంతా ఏకమై పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మబ్బు ఉదయ్,జిల్లా కార్యదర్శి చిలుముల అర్జున్,జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ భాషపాక రాజేశ్వరి, కొడకండ్ల మండల అధ్యక్షులు ఎల్పుకొండ కుమారస్వామి, నాయకులు కొంపల్లి బిక్షపతి, తాండ్ర సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మళ్లీ వర్ష సూచన



తెలుగు గళం న్యూస్: రాష్ట్రంలో మంగళవారం, బుధవారం అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం రాష్ట్రంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పెరిగిన ఉష్ణోగ్రతలతో పగటి వేళ నగరవాసులకు అకాల వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం నుండి మోస్తరు వర్షం కురిసింది. మంగళవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని, ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు ఆదిలాబాద్ , నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, జనగాం, మేడ్చల్, మల్కాజ్గిరి, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కామారెడ్డి జిల్లా పిట్లం, కుమరం భీం జిల్లా అసిఫాబాద్ జిల్లా జైనూర్, ఆదిలాబాద్, సిర్పూర్, తలమడుగులో చెదురుముదురు జల్లులు కురిశాయి.

## కల్తీ నెయ్యి కేసులో సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు



ఏపీ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసుపై ఏపీ ప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిటీని సవాల్ చేస్తూ సుబ్రహ్మణ్యస్వామి వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టి వేసింది. ఏకసభ్య కమిటీ ఏర్పాటు తప్పు కాదని స్పష్టం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్‌లాపింగ్ కిందకు రాదని వెల్లడించింది. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటుచేసిందని వివరించింది. రాజ్యాంగ పదవుల్లోనివారు ఈ వ్యవహారంపై మాట్లాడకుండా నిలువరించాలని సుబ్రహ్మణ్య స్వామి తరపు న్యాయవాది వినతిని కోర్టు తోసిపుచ్చింది .

కోర్టు పరిధిలో ఉన్నందున ప్రభావం చూపే పరిస్థితి లేదని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం సిట్ దర్యాప్తునకు వ్యతిరేకం కాదని వివరించింది. పిటిషనర్ వ్యక్తం చేసిన అనుమానాలకు ఆధారాలు లేవని పేర్కొంది. రెండుకార్యక్రమాలు చట్టపరంగా కొనసాగాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు వేసిన సిట్ నివేదిక ఆదారంగా ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

## రాజమండ్రిలో కల్తీ పాలు తాగి నలుగురు మృతి



ఏపీ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఏపీలోని రాజమండ్రిలో కల్తీ పాలు కలకలం సృష్టించాయి. కల్తీ పాలు తాగడంతో చౌడేశ్వరి నగర్, వెంకటేశ్వర నగర్ కాలనీలో నలుగురు మృతి చెందగా.. 13 మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితో బాధితులు విలవిలలాడుతున్నారు. ఒక్కసారిగా రాజమండ్రిలో ప్రజలు అనారోగ్యానికి గురవ్వడం స్థానికంగా కలకలం రేపింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అందరూ అనారోగ్యానికి గురవ్వడానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. అందరూ ఒకే చోట పాలు కొనడంతో కల్తీ జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. మృతుల పోస్టుమార్టం రిపోర్టు వస్తేనే అసలు నిజాలు తెలుస్తాయని పోలీసులు భావిస్తున్నారు. కల్తీ పాల వ్యవహారానికి సంబంధించి అధికారులు అప్రమత్తమయ్యారు. కల్తీ పాలు తాగిన కాలనీల్లో 13 బృందాలతో ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో హెల్త్ డిపార్ట్‌మెంట్, వైద్యులు, ఆశావర్కర్లు, ఇతర బృందాల ఆధ్వర్యంలో ఈ సర్వే చేపట్టారు.

## టీమిండియా ఫైనల్ చేరితే.. జగన్‌కు కూడా టికెట్ తీస్తా.. నారా లోకేష్




ఏపీ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ .. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఓ ఆఫర్ ఇచ్చారు. టీ20 ప్రపంచకప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఒకవేళ టీమిండియా ఫైనల్ చేరితే కచ్చితంగా మ్యాచ్ చూడటానికి వెళ్తానని నారా లోకేష్ తెలిపారు. అలాగే టీ20 ప్రపంచకప్ ఫైనల్ చూడటానికి వైఎస్ జగన్ వస్తానంటే.. ఆయనకు కూడా టికెట్ తీసుకుంటానంటూ కౌంటర్ వేశారు. వస్తానంటే జగన్‌ను కూడా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు తీసుకెళ్తానంటూ నారా లోకేష్ సెటైర్లు గుప్పించారు. ఓ చిట్ చాట్ సందర్భంగా నారా లోకేష్ సెటైర్లు వేశారు. తనకు దేశభక్తి ఉందని.. అలాగే క్రికెట్ అంటే ఇష్టం కావటంతో తప్పకుండా వెళ్తానని అన్నారు.

అయితే టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కొలంబోలో వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ చూడటానికి ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి నారా లోకేష్ కూడా కొలంబోలోని ప్రేమదాస స్టేడియానికి వెళ్లి మ్యాచ్ ఎంజాయ్ చేశారు. ఆ తర్వాతి రోజు అంటే ఫిబ్రవరి 16వ తేదీన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి వచ్చారు. దీంతో రాత్రికి రాత్రే గన్నవరం చేరుకున్న నారా లోకేష్.. బిల్ గేట్స్‌కు స్వాగతం పలికారు. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్లారు. అయితే నారా లోకేష్ విదేశీ పర్యటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారంటూ ఆరోపించింది.

ఇక వైఎస్ జగన్ మాట్లాడుతూ క్రికెట్ మ్యాచ్ చూడటానికి కొలంబో గ్రౌండ్ వరకూ వెళ్లడమెందుకు.. చూడాలనుకుంటే టీవీలో సరిపోతుందంటూ సెటైర్లు వేశారు. అయితే వీటిపై నారా లోకేష్ స్పందించారు. మ్యాచ్ టికెట్లు నావే.. ఫ్లైట్ టికెట్లు నావే.. నా సొంతడబ్బుతో మ్యాచ్ చూడటానికి వెళ్లా.. నీ దుడ్లు ఏమైనా పెట్టానా అంటూ నారా లోకేష్ సెటైరికల్ పోస్టు చేశారు.

దీంతో సోషల్ మీడియాలో టీడీపీ వర్సెస్ వైసీపీ మధ్య ట్వీట్ల వార్ జరిగింది. అయితే తాజాగా విలేకర్లతో చిట్ చాట్ సందర్భంగా నారా లోకేష్.. వైఎస్ జగన్‌ను టీ20 ప్రపంచకప్ ఫైనల్ చూద్దామని ఆహ్వానించారు. భారత జట్టు ఫైనల్ చేరితే.. జగన్‌కు కూడా టికెట్ తీసి, ఫైనల్ మ్యాచ్‌కు తీసుకెళ్తానంటూ నారా లోకేష్ ఎద్దేవా చేశారు.

## ఉగాదికి జాబ్ క్యాలెండర్.. ఏపీ అసెంబ్లీలో మంత్రి లోకేష్ ప్రకటన



ఏపీ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో భాగంగా 8వ రోజు ప్రశ్నోత్తరాలు కొనసాగాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ, నిరుద్యోగుల సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న జాబ్ క్యాలెండర్ ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేస్తామని ప్రకటించారు. జాబ్ క్యాలెండర్‌లోనే డీఎస్సీ పోస్టులను కూడా చేర్చనున్నట్లు స్పష్టం చేశారు.

అలాగే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల గురించి మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో కేజీబీవీ అడ్మిషన్లు జరగడం లేదు.. కానీ మన దగ్గర అడ్మిషన్లకు డిమాండ్ ఉందని అన్నారు. కేంద్రం ప్రభుత్వం సహకారం అందిస్తే మరిన్ని చర్యలు చేపడతామని చెప్పారు. ఉన్నత విద్యలో ఇంజనీరింగ్ సహా పాలిటెక్నిక్, ఐటీఐ కూడా కీలకం అని తెలిపారు. విజయనగరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మరమ్మతులను క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ఆధారంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు అనుబంధంగా వచ్చే ఏడాదిలోగా పనులు చేస్తామని హామీ ఇచ్చారు.

## నా అన్న మహానేత ... భావోద్వేగానికి గురైన అచ్చెన్న



ఏపీ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ప్రజాసేవను ప్రాణంగా భావించిన మహోన్నత నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు తనకు అన్నయ్యగానే కాదని, మార్గదర్శకుడిగా, జీవితానికి దిక్సూచిగా నిలిచారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులతో కలసి ఎర్రన్నాయుడు విగ్రహానికి మంత్రి అచ్చెన్నాయుడు ఘన నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన ఆయన అడుగుజాడల్లో నడవడం తనకు గర్వకారణమని, అలాంటి మహానేతకు తమ్ముడిగా పుట్టడం తన జీవితంలో అత్యంత అదృష్టమని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత, ప్రజాహితం పట్ల అంకితభావం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని, ఆయన ఆశయ సాధనకే తన ప్రతి శ్వాస అంకితం చేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఎర్రన్నాయుడు నాయకత్వంలో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందన్నారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్యా, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడంలో ఆయన ప్రత్యేక శైలి ఉండేదని గుర్తుచేశారు. ఢిల్లీలో ఉత్తరాంధ్ర స్వరంగా అభివృద్ధి కోసం ఎర్రన్నాయుడు గళం విప్పారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి న్యాయం జరగాలనే దృఢ సంకల్పంతో ఆయన పోరాడారని చెప్పారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలోనూ ప్రజా సంక్షేమాన్ని ముందుంచుకుని నిర్ణయాలు తీసుకున్న నాయకుడని కొనియాడారు.

యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు స్ఫూర్తి నిచ్చిన మహానేత

ఎర్రన్నాయుడు నాయకత్వం స్ఫూర్తిగా తీసుకుని ఎంతో మంది యువకులు రాజకీయాల్లోకి వచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే తపన, నిబద్ధత, నిజాయితీ ఆయన వ్యక్తిత్వంలో అంతర్లీనంగా ఉన్నాయని చెప్పారు. ఆయన చూపిన మార్గం ఈ తరానికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళం ముద్దుబిడ్డగా గల్లీ నుండి ఢిల్లీ వరకు ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత శ్రీకాకుళం జిల్లా ఒక కొత్త దిశలో ముందుకెళ్లింది. అభివృద్ధి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటో తన జీవితంతో చూపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం, రైతాంగం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు అని అన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే తపనతో అహర్నిశలు శ్రమించారు.

## ఏపీలో 22ఏ భూముల సమస్య.. ప్రభుత్వం కీలక నిర్ణయం.. 15 రోజులు డెడ్‌లైన్!




ఏపీ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 22ఏ భూముల అంశాన్ని కొలిక్కి తెచ్చే పనిలో ఉంది.. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తోంది. ఆటో ఐడెంటిఫికేషన్ ద్వారా సీసీఎల్ఏ స్థాయిలో గుర్తించి.. ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపి చర్యలు తీసుకునేలా ఓ విధానాన్ని అమలు చేయనుంది. ఈనాం భూములు సహా 22ఏ కింద భూముల సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ యంత్రాంగ సాయంతో నెల పాటూ ఫోకస్ పెట్టనుంది. త్వరలోనే విధివిధానాలను కూడా విడుదల చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని భూముల్ని భూముల్ని నిషేధిత జాబితాలో పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్యల్ని పరిష్కరించేందుకు కసరత్తు చేస్తోంది.

ఏపీ ప్రభుత్వం జనవరి 1న.. 22ఏ జాబితాలో కింద ఉన్న వాటిలో ఐదు రకాల భూముల్ని తొలగించేందుకు మార్గదర్శకాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఐదు రకాల భూముల్లో.. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనిక ఉద్యోగులు, ప్రస్తుత సైనిక ఉద్యోగులు, రాజకీయ బాధితులు.. ఇలా ఆ భూములకు విముక్తి కల్పించనున్నారు. అంతేకాదు జిల్లా కలెక్టర్ల నుంచి తాజా 22ఏ జాబితాలు వచ్చాక సాఫ్ట్‌వేర్‌లో తగిన విధంగా మార్పులు చేయనున్నారు. ఈనాం భూముల్ని 22ఏ జాబితాలో చేర్చారు.. వీటికి పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నా, పంట రుణాలు తీసుకుంటున్నా వదల్లేదు. వీటిని వెబ్‌ల్యాండ్ 1.ా ఆధారంగా నమోదు చేయలేదు.. అందుకే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే ఎంతోమంది రైతులు ఇబ్బందిపడుతున్నారు. 22ఏ జాబితాలో గ్రామాలు, పట్టణాల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చిన భూములు కూడా ఉన్నాయి.. వీటికి బ్యాంకు రుణాలు కూడా అందడం లేదు. రాష్ట్రంలో ఫ్రీహోల్డ్ భూముల సమస్యలు కూడా పరిష్కారం కాలేదు.. ఈ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపేయడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారు.

చాలామంది ప్రజలు 22ఏ భూముల జాబితా నుంచి తమ భూముల్ని తొలగించాలని దరఖాస్తులు ఇస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ఈ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగిస్తే ఇబ్బందులు వస్తాయేమోనని భయపడుతున్నారట. ఈ సమస్యల పరిష్కరానికి మార్గదర్శకాలు జారీ చేస్తున్నా సరే అమలు జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. అందుకే అర్హత ఉన్నవాటిని ఆటో ఐడెంటిఫికేషన్ విధానం 22ఏ జాబితా నుంచి తొలగించేందుకు ఆలోచన చేస్తున్నారు. ఒకవేళ 22ఏ జాబితాలో పట్టా, ఈనామ్ భూమిని పొరపాటున ఉంటే ఆటో ఐడెంటిఫికేషన్ ద్వారా సిస్టమ్ గుర్తిస్తుందని చెబుతున్నారు. ఆ తర్వాత కలెక్టర్ లాగిన్‌కు వెళుతుంది.. 15 రోజుల్లోగా వీటిని 22ఏ జాబితా నుంచి తొలగించాల్సి ఉంటుంది.

ఒకవేళ ఆ భూముల్ని 22ఏలోనే ఉంచాలనుకుంటే కచ్చితంగా కారణాన్ని తెలియజేయాల్సి ( సంబంధిత పత్రాలు అప్‌లోడ్ చేయాలి) ఉంటుంది. లేని పక్షంలో ఆ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగిస్తారు. ఒకసారి జాబితా నుంచి తొలగిస్తే.. మళ్లీ చేర్చడానికి వీలు కూడా ఉండదు.. సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే మారుస్తారు. ఆ భూముల్ని కలెక్టర్ 22ఏ నుంచి తొలగించగానే.. వెబ్‌ల్యాండ్ 2.0, రిజిస్ట్రేషన్ శాఖల్లో వెంటనే అప్డేట్ అవుతుంది. దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి ఆశాఖ అధికారులు భూమి రికార్డుల్ని పరిశీలించిన తర్వాత నిషేధిత జాబితా నుంచి తొలగిస్తారు. మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాలకు సంబంధించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారు.

## మహిళా ఖైదీల పిల్లలకోసం జైలులో అంగన్ వాడీలు.... రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం



ఏపీ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): జైళ్లు, సంస్కరణల బిల్లు కు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖైదీలకు క్షమాభిక్ష కల్పించేందుకు సానుకూలంగా ఉన్నట్లు ప్రకటించింది. కేంద్రం చట్టం మేరకు సంస్కరణలు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇదే విషయంపై అసెంబ్లీ లో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఖైదీల సంస్కరణలకు చర్యలు ప్రారంభమైనట్లు తెలిపారు. మహిళా ఖైదీల పిల్లలకోసం జైలులో అంగన్‌వాడీలు ఏర్పాటు చేస్తామని అనిత చెప్పారు. ఖైదీలు జైలులో ఉండి చదువుకునేలా అవకాశాలను మెరుగుపరుస్తామన్నారు. ఖైదీల పరివర్తన తీసుకురావటం కోసం చట్టంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని చెప్పారు. వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు కూడా ఖైదీలు నిర్వహించేలా జైలులో చేపడతామని తెలిపారు. ఖైదీల పరివర్తనల్లో మార్పు తెచ్చేలా ఓపెన్ ఎయిర్ జైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# పాలను తాగితే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయా..?

# వైద్యులు ఏం చెబుతున్నారు..?



హెల్త్ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): పాలు మనిషి ఆహారంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ఎముకలు, కండరాలకు మద్దతు ఇచ్చే పోషకాలు పాలల్లో అనేకం ఉంటాయి. పాలను తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని చెప్పవచ్చు. అయితే అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్నవారికి పాలు తీసుకోవాలా వద్దా అనే సందేహం కలుగుతుంది. ఒక గ్లాస్ పాలు కూడా వారికి గందరగోళాన్ని కలిగిస్తాయని చెప్పవచ్చు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్న వారు పాలను తీసుకోవాలా.. వద్దా.. లేదా మితంగా తీసుకోవాలా.. ఒకవేళ పాలను తీసుకుంటే ఎంత మోతాదులో , ఎటువంటి పాలను తీసుకోవాలి.. వంటి అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె సమస్యలకు కారణమవుతాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితం అవుతుంది.

కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి పాల ఎంపిక..

పాలు జంతు సంబంధిత ఆహారం కాబట్టి ఇందులో కొలెస్ట్రాల్ స్థాయిలను ప్రభావితం చేసే కొవ్వులు ఉంటాయి. అయితే అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడే వారు పాలను పూర్తిగా మానేయడం సరి కాదని వైద్యులు చెబుతున్నారు. శరీర ఆరోగ్యాన్ని బట్టి అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి పాలను ఎంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనుల్లో ఫలకాలు ఏర్పడేలా చేస్తాయి. ఈ పరిస్థితిని అథెరోస్క్లెరోసిస్ అంటారు. చెడు కొలెస్ట్రాల్ రక్తనాళాలను ఇరుకుగా చేసి గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో 200 mg/dl కంటే తక్కువ కొలెస్ట్రాల్ ఉండడం వల్ల రక్తప్రవాహం సజావుగా సాగుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. పాలల్లో ఉండే కొవ్వు పదార్థాన్ని బట్టి కొలెస్ట్రాల్ స్థాయిలపై ప్రభావం పడుతుంది. సంతృప్త కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. తక్కువ కొవ్వు, మొక్కల ఆధారిత పాలు సాధారణంగా సురక్షితమైనవని వైద్యులు చెబుతున్నారు.

పాలను పూర్తిగా మానేయాల్సిన పనిలేదు..

అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు పాలను పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదని సరైన పాలను ఎంపిక చేసుకుంటే సరిపోతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కొలెస్ట్రాల్ తో బాధపడే వారు ఆవు పాలను తీసుకోవడం మంచిది. వీటిని పరిమితంగా తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగకుండా ఉంటాయి. వెన్న తీసిన పాలను తీసుకోవడం ద్వారా కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగకుండా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. గేదె పాలు 8 నుండి 10 శాతం కొవ్వును కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు వేగంగా పెరుగతాయి. కనుక అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు ఈ పాలను తీసుకోకపోవడమే మంచిది. ఇక మేక పాలు ఆవు పాల కంటే కొద్దిగా కొవ్వును ఎక్కువగా కలిగి ఉంటాయి. కనుక వీటిని కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు మితంగా తీసుకోవడం మంచిది.

వృక్ష సంబంధ పాలు అయితే..

అంతేకాకుండా కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు మొక్క ఆధారిత పాలను తీసుకోవడం సరైన ఎంపిక అని వైద్యులు చెబుతున్నారు. బాదం పాలల్లో మంచి కొలెస్ట్రాల్ కు మద్దతు ఇచ్చే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు ఉంటాయి. సోయా పాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ శోషణ తగ్గుతుంది. ఓట్స్ పాలల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు వారి కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి సరైన పాలను ఎంచుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు మొక్కల ఆధారిత పాలను ఎంచుకోవడం మంచిదని దీర్ఘకాలికంగా సురక్షితమైన ఎంపికలు అని తక్కువ కొవ్వు కలిగిన పాలను రోజుకు 1 లేదా 2 కప్పుల మోతాదులో తీసుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు.

# బీట్ రూట్‌ను ఇన్ని రకాలుగా ఉపయోగించవచ్చు..

# మీ ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది



హెల్త్ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మచ్చలేని, మెరిసే, అందమైన చర్మం కావాలని అందరూ కోరుకుంటారు. దాని కోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. సీరమ్, క్రీమ్ అని రకరకాల రసాయనాలను చర్మానికి రాస్తూ ఉంటారు. సంక్లిష్టమైన చర్మ సంరక్షణ దినచర్యలో ఒక భాగమైపోయిందని చెప్పవచ్చు. అయితే కొన్నిసార్లు అత్యంత ప్రభావవంతంగా పని చేసే నివారణలు ప్రకృతి నుండి వస్తాయని మీకు తెలుసా. ముఖ సౌందర్యాన్ని పెంచడంలో బీట్‌రూట్ ఎంతో సహాయపడుతుంది. ప్రకృతి నుండి సహజంగా లభించే ఈ బీట్‌రూట్ గొప్ప పోషకాలను కలిగి ఉంటుంది. దీనిని ఉపయోగించడం వల్ల సహజంగానే ఆరోగ్యకరమైన మెరుపును సొంతం చేసుకోవచ్చు. బీట్‌రూట్ ను వాడడం వల్ల తక్షణ గులాబీ రంగును మనం పొందవచ్చు. ముఖంపై పింక్ గ్లో కోసం బీట్‌రూట్ ను ఉపయోగించే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

బీట్ రూట్ ఫేస్ మాస్క్..

బీట్‌రూట్ ను ఉపయోగించే సులభమైన మార్గాల్లో ఫేస్ మాస్క్ ఒకటి. దీనిని తయారు చేసుకోవడానికి గాను ఒక టీ స్పూన్ బీట్‌రూట్ రసంలో ఒక టీ స్పూన్ తేనె లేదా పెరుగు వేసి బాగా కలపాలి. తరువాత దీనిని ముఖానికి రాసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం తాజాగా పింక్ గ్లోతో కనిపిస్తుంది. బీట్‌రూట్ ను స్క్రబ్ లాగా కూడా ఉపయోగించుకోవచ్చు. బీట్‌రూట్ రసంలో కాఫీ లేదా చక్కెర వేసుకోవాలి. తరువాత కొద్దిగా తేనె వేసి కలపాలి. దీనిని చర్మంపై వృత్తాకార దిశలో రాస్తూ మర్దనా చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉండే మురికి, మృతకణాలు తొలగిపోయి ముఖం తాజాగా, అందంగా కనిపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన తరువాత కళ్లు, ముఖం కొద్దిగా ఉబ్బినట్టు కనిపిస్తాయి. ఈ వాపును తగ్గించడంలో బీట్‌రూట్ ఐస్ క్యూబ్స్ ఎంతగానో సహాయపడతాయి.

బీట్ రూట్ ఐస్ క్యూబ్స్..

ఈ ఐస్ క్యూబ్స్ ను తయారు చేసుకోవడానికి నీటిలో బీట్‌రూట్ రసం వేసి కలిపి ఐస్ ట్రేలో పోయాలి. ఈ నీటిని రాత్రంతా ఫ్రిజ్ లో ఉంచి ఐస్ గా మారిన తరువాత ముఖంపై అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల వాపు తగ్గడంతో పాటు చర్మం ప్రకాశవంతంగా, బిగుతుగా తయారవుతుంది. ఇక బీట్‌రూట్ ను టోనర్ గా ఉపయోగించుకోవచ్చు. బీట్‌రూట్ రసాన్ని రోజ్ వాటర్ తో కలిపి స్ప్రే బాటిల్ లోకి బదిలీ చేసుకోవాలి. రాత్రి నిద్రించే ముందు ముఖంపై స్ప్రే చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మ రంధ్రాలు బిగుతుగా మారడంతో పాటు చర్మం కూడా సహజంగా గులాబీ రంగును సంతరించుకుంటుంది. బీట్‌రూట్ శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించడంతో పాటు చర్మ సౌందర్యాన్ని మెరుగుపరచడంలో కూడా అనేక రకాలుగా మనకు సహాయపడుతుంది. దీనిని ఉపయోగించడం వల్ల సహజంగా, ఎటువంటి ఖర్చు లేకుండా చర్మ ఆరోగ్యాన్ని, సౌందర్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# వారి ‘అతి విశ్వాసమే’ దెబ్బకొట్టింది.. సునీల్ గవాస్కర్ ఘాటు వ్యాఖ్యలు



స్పోర్ట్స్ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 ప్రపంచకప్ లో భాగంగా ఆదివారం సాయంత్రం దక్షిణాఫ్రికాతో అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 76 పరుగుల భారీ తేడాతో ఓటమిని చవిచూసింది. ఈ పరాజయంతో టీ20 వరల్డ్ కప్‌లో భారత్ వరుసగా సాగించిన 12 మ్యాచ్‌ల విజయ పరంపరకు బ్రేక్ పడింది. ఈ ఓటమిపై సునీల్ గవాస్కర్ స్పందిస్తూ.. భారత బ్యాటర్లు అతివిశ్వాసంతో, గర్వంతో ఆడి వికెట్లు పారేసుకున్నారని విమర్శించారు. పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోకుండా ప్రతి బంతిని బౌండరీకి పంపాలనే తాపత్రయంతో బ్యాట్ తిప్పడం వల్లనే ఈ వినాశనం జరిగిందని ఆయన మండిపడ్డారు.

దక్షిణాఫ్రికా నుంచి నేర్చుకోవాలి..

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను చూసి భారత బ్యాటర్లు పాఠాలు నేర్చుకోవాల్సిందని గవాస్కర్ అన్నారు. ప్రారంభంలో మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ, డేవిడ్ మిల్లర్, బ్రెవిస్ పిచ్ స్వభావాన్ని బట్టి నెమ్మదిగా ఇన్నింగ్స్‌ను నిర్మించి 97 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారని గుర్తుచేశారు. పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేయడం ఎలాగో ప్రోటీస్ ఆటగాళ్లు చూపించారని, కానీ భారత ఆటగాళ్లు మాత్రం ఎటువంటి అవగాహన లేకుండా ఆడారని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

సెమీస్ అవకాశాలు

ఈ భారీ ఓటమి వల్ల భారత్ నెట్ రన్ రేట్ -3.800కు పడిపోయింది. ఇది భారత్ సెమీఫైనల్ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇకపై భారత్ తన తదుపరి మ్యాచ్‌లలో జింబాబ్వే, వెస్టిండీస్‌లపై భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తదుపరి మ్యాచ్‌కు వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్‌ను జట్టులోకి తీసుకోవాలని ఈ సందర్భంగా గవాస్కర్ సూచించారు.

# బుమ్రా నయా హిస్టరీ.. టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో టాప్ వికెట్ టేకర్‌గా యార్కర్ కింగ్




స్పోర్ట్స్ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా టీమిండియా జం సౌతాఫ్రికా పోరు కొనసాగుతోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026 సూపర్ 8 మ్యాచ్‌లో భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మరో చరిత్ర సృష్టించాడు. బుమ్రా బౌలింగ్ గురించి పెద్దగా చెప్పనవసరం లేదు. ఈ మ్యాచ్‌లోనూ సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్స్‌ను కట్టడి చేశాడు. మూడు వికెట్లు పడగొట్టి (3/15) అద్భుత గణాంకాలతో మెరిశాడు. టీ20 వరల్డ్‌కప్‌ల చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. ఇప్పటివరకు 22 ఇన్నింగ్స్‌లలో 33 వికెట్లు సాధించి రవిచంద్రన్ అశ్విన్ (32) రికార్డును అధిగమించాడు. అర్ష్‌దీప్ సింగ్ సైతం 18 ఇన్నింగ్స్‌లలో 32 వికెట్లు తీసి అశ్విన్‌తో సమానంగా ఉన్నాడు. హార్దిక్ పాండ్యా 29, రవీంద్ర జడేజా 22 వికెట్లతో తరువాతి స్థానాల్లో ఉన్నారు.

ఈ మ్యాచ్‌లో బుమ్రా క్వింటన్ డికాక్, రియన్ రికెల్టన్, కార్బిన్ బోష్ వికెట్లు తీసి దక్షిణాఫ్రికా దూకుడుకు బ్రేక్ వేశాడు. అయినప్పటికీ.. సుపారీ జట్టు 7 వికెట్ల నష్టానికి 187 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నరేంద్ర మోడీ లాంటి పెద్ద స్టేడియంలో ఇంత పెద్ద స్కోర్ సాధించడం టీమిండియాకు కష్టంగా మారుతోంది. అయితే.. సౌతాఫ్రికా ఆరంభంలోనే 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలోనే అయితే డేవిడ్ మిల్లర్ (35 బంతుల్లో 63; 7 ఫోర్లు, 3 సిక్సర్లు), డేవాల్డ్ బ్రెవిస్ (29 బంతుల్లో 45; 3 ఫోర్లు, 3 సిక్సర్లు) సూపర్ ఇన్నింగ్స్ ఆడారు. ఇద్దరు 51 బంతుల్లో 97 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో ఈజీగా 200 క్రాస్ అవుతుందని అందరూ భావించారు. కానీ చివరి ఓవర్లలో బుమ్రా (3/15), అర్ష్‌దీప్ సింగ్ (2/28) అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌పై భారత్ పట్టు సాధించింది. చివరి నాలుగు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా స్కోరు కొంత తగ్గింది. అయినప్పటికీ ట్రిస్టన్ స్టబ్స్ (24 బంతుల్లో 44 నాటౌట్) చివరి ఓవర్‌లో హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో వరుస సిక్సర్లు బాది జట్టుకు బలమైన ముగింపు ఇచ్చాడు.

# టీంఇండియా సెమీస్ చేరాలంటే ఇవి తప్పనిసరి!



స్పోర్ట్స్ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 వరల్డ్ కప్ లో ప్రస్తుతం టీమ్ ఇండియా పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. నిన్న న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓటమి పాలవడంతో సెమీఫైనల్ అవకాశాలు పూర్తిగా నెట్ రన్ రేట్ (ఎన్ఆర్ఆర్) మీద ఆధారపడే స్థితికి వచ్చాయి. ఇకపై భారత్ ఆడే ప్రతి మ్యాచ్ చాలా కీలకం అయింది. మిగిలిన మ్యాచ్‌లలో ఒక్కటైనా ఓడిపోతే సెమీఫైనల్ ఆశలు దాదాపు ముగిసినట్టే అవుతుంది. అందువల్ల భారత్ తప్పనిసరిగా మిగిలిన అన్ని మ్యాచ్‌లను గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అయితే కేవలం గెలవడం మాత్రమే సరిపోదు. భారీ తేడాతో గెలవడం అత్యంత ముఖ్యమైంది. ప్రస్తుతం భారత్ ఎన్ఆర్ఆర్ తక్కువగా ఉండటంతో, ప్రత్యర్థి జట్టును 40 నుంచి 50 పరుగుల భారీ తేడాతో ఓడించడం లేదా కనీసం 3 నుంచి 5 ఓవర్లు మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించడం అవసరం. ఇలా చేస్తేనే భారత్ ఎన్ఆర్ఆర్ వేగంగా పెరిగి ఇతర జట్ల కంటే మెరుగైన స్థానంలో నిలబడగలదు. ఒకవేళ పాయింట్లు సమానంగా ఉన్నా, ఎన్ఆర్ఆర్ తక్కువగా ఉంటే సెమీఫైనల్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉంది.

భారత్ సెమీఫైనల్‌కు చేరుకోవడం కేవలం తమ గెలుపుపై మాత్రమే ఆధారపడదు. గ్రూప్-ూా లో ఉన్న ఇతర బలమైన జట్లు కనీసం ఒక మ్యాచ్‌లో ఓడిపోవడం కూడా భారత్‌కు అనుకూలంగా మారుతుంది. ఎందుకంటే మూడు జట్లు సమాన పాయింట్లు సాధిస్తే ఎన్ఆర్ఆర్ ఆధారంగానే టాప్-2 జట్లు సెమీఫైనల్‌కు ఎంపిక అవుతాయి. అందువల్ల భారత్ భారీ విజయాలు సాధించడమే కాకుండా ప్రత్యర్థి జట్ల ఫలితాలు కూడా తమకు అనుకూలంగా రావాలి.

అంటే సింపుల్ గా చెప్పాలంటే భారత్ సెమీస్ చేరేందుకు నాలుగు ముఖ్యమైన అంశాలు కీలక పాత్ర పోషించనున్నాయి. మిగిలిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించడం, భారీ మార్జిన్‌తో గెలవడం ద్వారా నెట్ రన్ రేట్ పెంచుకోవడం, ప్రత్యర్థి ప్రధాన జట్టు కనీసం ఒక మ్యాచ్ ఓడిపోవడం, పాయింట్స్ టేబుల్‌లో కనీసం టాప్-2 స్థానాల్లో నిలవడం. ఈ సమీకరణాలు అన్నీ సరిగ్గా కుదిరితేనే భారత్ సెమీఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుంది.

ఇక ఒకసారి సెమీఫైనల్‌కు చేరిన తర్వాత ఎన్ఆర్ఆర్ గాని పాయింట్స్‌కు గాని సంబంధం ఉండదు. సెమీఫైనల్ మ్యాచ్‌లో ఎవరు గెలిస్తే వారు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటారు. అదే విధంగా ఫైనల్ మ్యాచ్ గెలిస్తే వరల్డ్ కప్ టైటిల్ భారత్ సొంతమవుతుంది. కానీ ప్రస్తుత సూపర్ -8 దశ మాత్రం భారత్‌కు ఇది పూర్తిగా Win Big or Exit పరిస్థితిగా మారింది.

# ఆసియాకప్ విజేత యువభారత్.. ఫైనల్లో బంగ్లాపై ఘన విజయం




స్పోర్ట్స్ న్యూస్, 23 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఏసీసీ మహిళల ఆసియాకప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో యువ భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో రాధాయాదవ్ నేతృత్వంలోని టీమ్‌ఇండియా 46 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత తేజల్ హసన్‌బీస్(51 నాటౌట్) అజేయ అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ రాధాయాదవ్(36) రాణించడంతో భారత్ 20 ఓవర్లలో 134/7 స్కోరు చేసింది. బంగ్లా బౌలింగ్ ధాటికి ఒక దశలో 44 పరుగులకే నందిని కశ్యప్(8), దినేశ్ వృందా(19), మిన్నుమణి(0), అనుష్కశర్మ(8) వికెట్లు కోల్పోయిన జట్టును తేజల్ ఆదుకుంది.

రాధాయాదవ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పడేసింది. వీరిద్దరు బంగ్లా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ సాధికారిక ఇన్నింగ్స్ ఆడారు. ఐదో వికెట్‌కు 69 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఫహిమా ఖాతూన్(4/25) నాలుగు వికెట్లు పడగొట్టింది. స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన బంగ్లా 19.1 ఓవర్లలో 88 పరుగులకు కుప్పకూలింది. ప్రేమ రావత్(3/12), తనూజ కన్వర్(2/11), సోనియా(2/21) బంగ్లా పతనంలో కీలకమయ్యారు. కెప్టెన్ షమీమా సుల్తానా(20) టాప్ స్కోరర్‌గా నిలువగా, మిగతావారు స్వల్ప స్కోర్లకు పరిమితమయ్యారు. తేజల్‌కు ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ దక్కింది.

# సినిమా న్యూస్

## ఇమాన్వికి బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చిన ప్రభాస్



ప్రభాస్ అంటే కేవలం కటౌట్ మాత్రమే కాదు, ఆయనది చాలా పెద్ద మనసు అని ఇండస్ట్రీలో అందరూ చెబుతుంటారు. షూటింగ్ సెట్స్‌లో తోటి నటీనటులకు తన ఇంటి నుంచి రకరకాల వంటకాలు పంపించి విందు ఇవ్వడం ప్రభాస్‌కు అలవాటు. ఇప్పుడు అదే మ్యాజిక్ తన కొత్త సినిమా 'ఫౌజీ' హీరోయిన్ ఇమాన్వి విషయంలోనూ రిపీట్ అయ్యింది. ప్రభాస్ పంపిన ఫుడ్ చూసి ఈ భామ తెగ మురిసిపోతోంది. ప్రభాస్ తన కోసం పంపిన స్పెషల్ ఫుడ్ ఐటమ్స్‌ను ఇమాన్వి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసింది. డార్లింగ్ చూపించిన ఈ ప్రేమకు, పంపిన రుచికరమైన భోజనానికి ఆమె ఎంతో సంతోషపడిపోతూ, తన ఆనందాన్ని తట్టుకోలేక ప్రభాస్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు డార్లింగ్ ఈజ్ బ్యాక్.. ఆతిథ్యంలో ఆయనకు ఎవరూ సాటి రారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.కాగా.. ప్రస్తుతం ప్రభాస్, ఇమాన్వి జంటగా పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న చిత్రం 'ఫౌజీ'. టాలెంటెడ్ డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పూజా కార్యక్రమాల ఫోటోల్లో ఈ జంట చూడముచ్చటగా ఉండటంతో, వీరిద్దరి కెమిస్ట్రీ వెండితెరపై ఎలా ఉండబోతోందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ట్రోలర్స్‌కు స్ట్రాంగ్‌గా ఇచ్చిపడేసిన సమంత




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత యాక్షన్ డ్రామా 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం సమ్మర్ స్పెషల్‌గా మే 15న థియేటర్స్‌లోకి రాబోతుంది. సామ్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. ఈ క్రమంలో.. తాజాగా, సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటిస్తూ.. తన వ్యక్తిగత జీవితం, ఆరోగ్య సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. నెగటివ్ కామెంట్లను ఎలా ఎదుర్కొంటారని ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు సమంత స్పందిస్తూ.. "ప్రశంసలు నన్ను పొంగిపోయేలా చేయవు, అలాగని ట్రోల్స్ నన్ను కుంగదీయవు. కానీ నా డిజిటల్ స్పేస్‌లోకి ఎవరైనా నెగిటివిటీని తీసుకొస్తే మాత్రం బాగోదు వారిని వెంటనే బ్లాక్ చేస్తాను.

నా ఇంటిని నేను ఎలాగైతే శుభ్రంగా ఉంచుకుంటానో, నా సోషల్ మీడియా పేజీని కూడా అలాగే ఉంచుకుంటాను. నేను మిమ్మల్ని బ్లాక్ చేశానంటే మీరు నన్ను బాధపెట్టారని కాదు, నా ప్రపంచంలోకి మీకు ప్రవేశం లేదని అర్థం" అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తూ సమయం వృథా చేయడం గురించి స్పందిస్తూ.. ఇది తనను కూడా భయపెడుతోందని ఆమె అంగీకరించారు. చిన్నప్పుడు చదువుకోవడానికి ఒక టైమ్‌టేబుల్ ఉండేదని, ఇప్పుడు ఆ ఏకాగ్రతను కోల్పోతున్నామేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. రీల్స్ సృష్టించే 'ఫోమో' నుండి బయటపడటానికి తాను పుస్తకాలు చదవడం, పాడ్‌కాస్ట్‌లు వినడం మరియు సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వంటి నియమాలను పాటిస్తున్నట్లు తెలిపారు. అయితే ఓ నెటిజన్ ఓ ఫన్నీ థింగ్ చెప్పమని అడగ్గా.. కిందపడి మరి నవ్వుతానంది.

ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అనడంతో ధ్యానం చేస్తానని చెప్పింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా.. సమంత సినిమాల విషయానికొస్తే.. 'ఓ బేబీ' వంటి హిట్ తర్వాత నందినీ రెడ్డి దర్శకత్వంలో సమంత చేస్తున్న 'మా ఇంటి బంగారం' మూవీ కోసం సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వురు దీనిని ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో పాటుగా సామ్ రాజ్, డీకే దర్శకత్వంలో 'రక్త బ్రహ్మాండం: ది బ్లడీ కింగ్‌డమ్' అనే వెబ్ సిరీస్‌లో కూడా నటిస్తున్నట్లు సమాచారం. మొత్తానికి సెకండ్ ఇన్నింగ్స్ సామ్ మళ్లీ బిజీ అయిపోతుంది.

పూనకాలు తెప్పిస్తున్న

## 'ఆయా షేర్' సాంగ్ ప్రోమో




టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ అంటేనే ప్రేక్షకుల్లో ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'దసరా' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను రిపీట్ చేయడానికి, అంతకు మించిన పవర్ ప్యాక్డ్ యాక్షన్‌తో 'ది ప్యారడైజ్' అనే సినిమాతో మన ముందుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ ప్రోమో విడుదలై సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. 'ఆయా షేర్' అనే పేరుతో వచ్చిన ఈ సాంగ్ ప్రోమోలో నాని కనిపించిన తీరు అభిమానులకు పూనకాలు తెప్పిస్తోంది.

గడ్డం, జుట్టు పెంచి రెండు జడలతో పక్కా మాస్ లుక్‌లో నానిని చూస్తుంటే, శ్రీకాంత్ ఓదెల మరోసారి థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమనిపిస్తోంది. ముఖ్యంగా నాని బాడీ లాంగ్వేజ్ ,స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ అందించిన మ్యూజిక్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రోమోలో వినిపించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వింటుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు. అయితే ఈ పూర్తి పాట ఫిబ్రవరి 24న విడుదల కాబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించడంతో అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. అనిరుధ్-నాని కాంబోలో వచ్చే పాటలు ఎప్పుడూ చార్ట్ బస్టర్స్ అవుతాయి.. ఇప్పుడు ఈ 'ఆయా షేర్' సాంగ్ కూడా అదే బాటలో సాగబోతోంది. కాగా.. ఈ సినిమాలో నాని సరసన అందాల భామ కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'ది ప్యారడైజ్', ఆగస్టు 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతోంది.

## నేను చీప్ కాపీ అయితే.. కంగనా?

సినీ పరిశ్రమ వంటి కాంపిటేటివ్ ఫీల్డ్‌లో కథానాయికలు కలిసి స్నేహంగా మసలడం అరుదైన విషయమే. పైకి అంతా నవ్వుతూ కనిపించినా నివురుగప్పిన నిప్పులా అంతర్గత విభేదాలు ఉంటూనే ఉంటాయి. కంగనా రనౌత్, తాప్సీ మధ్య విభేదాలు తలెత్తాయంటూ గతంలో వార్తలొచ్చాయి. తాజాగా ఈ వ్యవహారంపైనే తాప్సీ స్పందించింది.

'నా వరకూ నేను ఎప్పుడూ ఎవరితో గొడవ పడలేదు. ముఖ్యంగా కంగనాపై వ్యతిరేకంగా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. కానీ ఆమె సోదరి నాపై అనుచిత వ్యాఖ్యలు చేసింది. నన్ను 'చీప్ కాపీ' అంటూ సంభోదించింది. నేను ప్రేరణగా తీసుకునే నటీమణుల్లో కంగనారనౌత్ ఒకరు. నేనింకా కంగనా గొప్ప నటి అనుకుంటున్నా. నేను చీప్ కాపీ అయితే.. కంగనా ఏమవుతారు?' అంటూ తెలివిగా కౌంటరిచ్చింది తాప్సీ.



Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.